# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 391 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.20.06.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ సంచలన నిర్ణయం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19**

కాళేశ్వరం, తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్లక్ష్యంపై కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్లక్ష్యంపై పోరుకు బీఆర్ఎస్ రెడీ అయింది. రైతుల పక్షాన మరో పోరాటానికి గులాబీ పార్టీ సిద్ధమవుతోంది. భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కేసీఆర్ సారథ్యంలో త్వరలో బీఆర్ఎస్ ఉన్నత స్థాయి సమావేశం జరుగనుంది. కాళేశ్వరంపై నిర్లక్ష్యం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల తో పాటు రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో అలసత్వం, ప్రాజెక్టుల నిర్వహణ వైఫల్యంపై ప్రధానంగా చర్చ ఉండనుంది.

## ఇక మహిళలకు బస్ డ్రైవింగ్లో శిక్షణసీతక్క



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19**

రాష్ట్రంలో తొలి మహిళా ఆర్టీసీ డ్రైవర్గా సేవలందిస్తున్న సరిత మహిళలకు ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి సీతక్క అన్నారు. సచివాలయంలో సరితను మంత్రి శాలువాతో సత్కరించి అభినందించారు. ఇకపై సెర్ప్ ద్వారా మహిళలకు బస్ డ్రైవింగ్లో శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తి గల మహిళలకు భారీ వాహనాల డ్రైవింగ్లో ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. ఆర్.టి సి లో మహిళా డ్రైవర్లను రిక్రూట్ చేసేలా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## ఉగ్రవాదం మానవాళికి శత్రువుమోదీ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19**

సమస్యల పరిష్కారానికి చర్చలు మాత్రమే మార్గమని, యుద్ధాలు కాదని పి ఎం. మోదీ క్రొయేషియా పర్యటనలో పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా క్రొయేషియా అధ్యక్షుడు జొరాన్ మిలనోవిక్తో భేటీ అయ్యారు. ఇరుదేశాల మధ్య వాణిజ్యం, సంస్కృతిని పెంపొందించే అంశాలను సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఐటీ, టెక్నాలజీ, వ్యవసాయం తదితర రంగాల్లో పరస్పర సహకారం ఉంటుందని మోదీ పేర్కొన్నారు.

## తెలంగాణ కోసం రంగంలోకి కేసీఆర్ బి ఆర్ ఎస్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19**

తెలంగాణ : కృష్ణా, గోదావరి ప్రాజెక్టుల పరిధిలో నిర్మించే ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా బి.ఆర్.ఎస్ పోరుబాటకు సిద్ధమైంది. రాష్ట్రంలో బి ఆర్ ఎస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడం, నాడు ప్రారంభించిన ప్రాజెక్టు పనులను పూర్తిచేయకుండా సాగదీయడం వంటి వాటిపై ప్రభుత్వ తీరును ఎండగట్టే విధంగా కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించింది.

## ఫోన్ అడగడం వ్యక్తిగత గోప్యతకు భంగం కేటీఆర్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19**

ఫార్ములా-ఈ కారు రేసు కేసులో తన ఫోన్ అప్పగించాలన్న ఏసీబీ ఆదేశాలపై మాజీ మంత్రి కేటీఆర్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. ఫోన్లను స్వాధీనపరుచుకోవడం వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనన్నారు. 2024 ప్రారంభంలోనే తాను ఫోన్ మార్చానని తెలిపారు. ఫార్ములా- ఈ రేసింగ్ సమయంలో వాడిన ఫోన్ ప్రస్తుతం తన వద్ద లేదన్నారు. కాగా ఇటీవల విచారణ సందర్భంగా కేటీఆర్ తన ఫోన్లను ఇవాల్టిలోపు అందజేయాలని ఏసీబీ ఆదేశించింది.

## గోదావరి, కృష్ణా జలాల్లో తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం బాధ్యతగా

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19**

రాజకీయ, న్యాయ పోరాటం చేస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. గోదావరి నుంచి రాయలసీమకు నీటిని తరలించాలని ఆంధ్రప్రదేశ్ అక్రమంగా చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవడానికి ప్రధానమంత్రి తో సహా అందరినీ కలుస్తామని అన్నారు. నీటి వాటాపై తెలంగాణ హక్కులు, ప్రయోజనాల కోసం ఎంతవరకైనా పోరాటం సాగిస్తామని స్పష్టం చేశారు. కృష్ణా, గోదావరి జలాలపై హక్కులు, తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చేపడుతున్న బనకచర్ల లింక్ ప్రాజెక్టు, దాని పర్యవసనాలు, తదుపరి కార్యాచరణపై ప్రభుత్వం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్రానికి చెందిన అఖిల పక్ష ఎంపీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీలు రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు రేణుకా చౌదరి , అనిల్ కుమార్ యాదవ్ , మల్లు రవి , సురేష్ షెట్కర్ , చామల కిరణ్ కుమార్ రెడ్డి గ, పోరిక బలరాం నాయక్ , కుందూరు జయవీర్ రెడ్డి , రామసహాయం రఘురామి రెడ్డి , ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ , బీజేపీ ఎంపీలు డీకే అరుణ రఘునందన్ రావు బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర హాజరయ్యారు. గోదావరి, కృష్ణా జలాల వినియోగం, పోలవరం – బొల్లెపల్లి రిజర్వాయర్ నుంచి ప్రతిపాదిత బనకచర్ల రెగ్యులేటర్ వరకు నీటిని తరలించే ప్రాజెక్టు వివరాలను ఇంజనీరింగ్ నిపుణులు సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి గారు బనకచర్ల విషయంలో ప్రభుత్వం ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, ముందుముందు అనుసరించబోయే వైఖరిని సమావేశంలో స్పష్టంగా వివరించారు. గోదావరి జలాలను పోలవరం నుంచి బనకచర్ల ద్వారా తరలించడానికి కడుతున్న ప్రాజెక్టు విషయంలో కేంద్ర జలశక్తి మంత్రి ని కలిసి ఇప్పటికే అభ్యంతరం తెలియజేశాం. ప్రధానమంత్రి ని కూడా కలుస్తాం. ప్రాజెక్టుకు వివిధ సంస్థలు నిధులు సమకూర్చే అవకాశాలు ఉంటాయన్న ఉద్దేశంతో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ని, అలాగే ప్రాజెక్టుకు అనుమతించరాదని పర్యావరణ శాఖ మంత్రి ని. ఇలా సంబంధించిన శాఖలన్నింటినీ కలిసి అభ్యంతరాలను తెలియజేశాం. తెలంగాణ ప్రయోజనాలను కాపడటంలో ప్రభుత్వం బాధ్యతతో అన్ని రకాల ప్రయత్నాలు చేస్తుంది. ఒక పద్ధతిలో ముందుకు వెళుతున్నాం. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన ఈ విషయంలో అన్ని పార్టీలూ సహకరించాలి. రేపు ఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ గారిని కలిసి తెలంగాణకు జరగబోయే నష్టంపై మరోసారి వివరిస్తాం. రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉంది. అన్ని వ్యవస్థల వద్దకు వెళుతున్నాం. న్యాయం కోసం ఎవరినైనా కలుస్తాం. రివర్ మేనేజ్మెంట్ బోర్డు, పర్యావరణ, జలశక్తి వంటి వ్యవస్థలన్నింటితోనూ సమన్వయం



చేసుకుంటూ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తాం. అప్పటికీ న్యాయం దక్కకపోతే కోర్టును ఆశ్రయిస్తాం. పోలవరం నుంచి బొల్లపల్లి రిజర్వాయర్ వరకు మొత్తంగా 300 టీఎంసీ తరలించుకుపోవడానికి ప్రణాళికలు వేశారు. గోదావరి జలాల్లో తెలంగాణకు 968 టీఎంసీ, కృష్ణా జలాల్లో 558 టీఎంసీలపై చట్టబద్ధమైన హక్కులు కల్పించాలి. వరద నీటిని వినియోగిస్తామన్న వాదన.. తెలంగాణ హక్కులను కాలరాసినట్టే. గోదావరి, కృష్ణా జలాల్లో తెలంగాణకు చట్టబద్ధమైన హక్కులు కల్పించిన తర్వాత ఆంధ్రప్రదేశ్ కట్టుకునే ప్రాజెక్టులపై ఎలాంటి అభ్యంతరం ఉండదు. బనకచర్ల ప్రాజెక్టు వివాదం ఆకస్మికంగా తెరమీదకు వచ్చింది కాదు. 2016 లో కేంద్ర జలశక్తి మంత్రి సమక్షంలో జరిగిన సమావేశంలో ఆనాటి తెలంగాణ ముఖ్యమంత్రి గారు గోదావరి జలాల్లో 3 వేల టీఎంసీలు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. 2019 లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సీఎంల మధ్య పలు దఫాలుగా జరిగిన సమావేశాల్లో గోదావరి జలాలను రాయలసీమకు తరలించడానికి అభ్యంతరం లేదని చెప్పడం.. ఇప్పుడు తెలంగాణకు గుదిబండలా మారింది. ఇరు రాష్ట్రాల సీఎంలు తీసుకున్న నిర్ణయాల పరిణామ క్రమంలోనే బనకచర్లకు బీజం పడింది. అని కూలంకుషంగా ముఖ్యమంత్రి సమావేశంలో వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి గారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ, "అన్ని పార్టీల ఎంపీలతో నిర్వహించిన ఈ సమావేశం రాజకీయాలకు తావులేదు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకోవడానికి భవిష్యత్తులో ఎలా ముందుకు వెళ్లాలో చర్చించాం. సహకరించాలని అన్ని పార్టీలను కోరాం.." అని చెప్పారు.

## 4 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు జమ తుమ్మల

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19**

మరో రూ.1,313.53 కోట్లు విడుదల: తుమ్మల బీఆర్ఎస్‌కు ప్రశ్నించే హక్కు లేదన్న మంత్రిహైదరాబాద్, రాష్ట్రంలో 4 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులకు రైతు భరోసా నిధులు జమ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1,313.53 కోట్లను విడుదల చేసిందని చెప్పారు. దీంతో 21.89 లక్షల ఎకరాలకు సంబంధించి 6.33 లక్షల మంది రైతులు లబ్ధి పొందనున్నారని వెల్లడించారు. ఇప్పటివరకు రైతు భరోసా కోసం మొత్తం రూ.5,215.26 కోట్లను విడుదల చేసి, 58.04 లక్షల మంది రైతులకు సాయం అందించినట్లు మంత్రి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి హామీ మేరకు, 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని, ఇందులో భాగంగా వరుసగా మూడో రోజు నిధులు విడుదల చేశామన్నారు. ఎకరాల సంఖ్యతో సంబంధం లేకుండా సాగు యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సాయం అందిస్తామని స్పష్టం చేశారు. మరో వారంలో రైతులందరికీ రైతు భరోసా నిధుల జమ పూర్తవుతుందన్నారు. కాగా, రైతు భరోసా విషయంలో బీఆర్ఎస్ నాయకులకు తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదని తుమ్మల అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సందర్భం మినహా, వానాకాలం రైతు బంధు నిధులను సాగు సమయానికి ముందు ఎప్పుడూ అందించలేదని విమర్శించారు. గతంలో ఒక్కసారి కూడా మూడు రోజుల్లో రూ. 5 వేల కోట్లకు పైగా నిధులు విడుదల చేసిన దాఖలాలు




లేవన్నారు.

రైతు సంక్షేమంలో తెలంగాణ ఆదర్శం

గత బీఆర్ఎస్ ప్రభుత్వ అనాలోచిత పాలన వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో రూ. 77 వేల కోట్లను రైతు సంక్షేమం కోసం ఖర్చు చేసిందని మంత్రి తుమ్మల తెలిపారు. రూ. 2 లక్షలలోపు రైతు రుణమాఫీ పూర్తి చేసి, దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. రైతు భరోసా కింద సాయాన్ని ఎకరానికి రూ. 5 వేల నుంచి రూ. 6 వేలకు పెంచామని చెప్పారు. గత ప్రభుత్వం యాసంగి రైతు బంధు నిధులను చెల్లించకపోయినా, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని కూడా చెల్లించామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ, రైతుల కోసం ఎలాంటి పథకాలను ఆపలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకులు విమర్శలు మానుకోవాలని, లేకపోతే తెలంగాణ రైతాంగం క్షమించదని హెచ్చరించారు.

## కలిసికట్టుగా వాడుకుందాం!

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి బ్యూరో : తెలుగు రాష్ట్రాల్లోని నదీ జలాలను కలిసికట్టుగా వాడుకుందామని ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబునాయుడు అన్నారు. సముద్రంలో కలిసే నీళ్లను సద్వినియోగం చేసుకోవడంపై వివాదాలు సృష్టించడం సమంజసం కాదని చెప్పారు. బనచకర్ల ప్రాజెక్టు అక్రమమంటూ..దీనిపై న్యాయపోరాటం చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. విశాఖపట్నంలో ఈ నెల 21న నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా కార్యక్రమ ఏర్పాట్లపై సచివాలయంలోని తన కార్యాలయంలో ముఖ్యమంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బనచకర్ల ప్రాజెక్టుపై విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ సముద్రంలో కలిసే జలాలను రెండు రాష్ట్రాలూ కలిసి వాడుకుందామని కోరారు. గోదావరి నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుతున్నాయని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు తప్ప మిగిలినవి అనుమతి రాని ప్రాజెక్టులే అని చెప్పారు. గోదావరి చిట్టచివరి రాష్ట్రంగా వచ్చిన నీటిని మరో బేసిన్‌కు తరలిస్తున్నామని ఆయన చెప్పారు. జలాల విషయంలో వివాదం సృష్టిస్తే ప్రజలను మభ్యపెట్టడమే అవుతుందన్నారు.

## కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తరుపున జన్మదిన శుభాకాంక్షలు దినేష్



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాజూన్,18 నివాస్ న్యూస్ ప్రతినిధి:- కాప్రా కుషాయిగూడ కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సోదరుడు కృత దినేష్ యొక్క నిన్న జన్మదినం సందర్భంగా ఈ రోజు అసోసియేషన్ సభ్యుల సమక్షంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మరియు పనగట్ల చక్రపాణి గౌడ్ లు కలిసి కృత దినేష్ కి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొని దినేష్ కి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## రాహుల్ గాంధీకి బర్త్ డే విషెస్ చెప్పిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. "నా నాయకుడు, నిశ్శబ్ద శక్తి స్వరూపుడు, నిజమైన దార్శనికుడు, కరుణామయుడు, వివేకవంతుడు, ప్రజా ప్రయోజనాలను హృదయంలో కలిగి ఉన్నవాడు, భారతదేశాన్ని నిజంగా ప్రేమించే వ్యక్తి , అన్నింటికంటే ముఖ్యంగా, నేను ఇప్పటివరకు కలిసిన అత్యుత్తమ మానవులలో ఒకరైన ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు." అని రేవంత్ ట్వీట్ చేశారు.

## కుషాయిగూడలో రోడ్ నెంబర్ బోర్డుల ప్రారంభోత్సవ కార్యక్రమం....





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్, 18 నివాస్ న్యూస్ ప్రతినిధి: కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుషాయిగూడ మెయిన్ రోడ్ లో ఏర్పాటు చేసుకున్న రోడ్ నెంబర్ బోర్డులను ఈ రోజు ఉదయం రోడ్ నెంబర్ 1 బోర్డు ( వెంకటేశ్వరస్వామి టెంపుల్ ) వీధి వద్ద బోర్డుల ప్రారంభోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవంలో కుషాయిగూడ గ్రామపెద్దలు, యువకులు పాల్గొని రోడ్ నెంబర్ బోర్డు వద్ద కొబ్బరి కాయలు కొట్టి పూజా కార్యక్రమం నిర్వహించి అందరూఎంతగానో సంతోషం వ్యక్తం చేసుకోవడం జరిగింది. కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్ లు మాట్లాడుతూ. . కుషాయిగూడ గ్రామానికి అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నాక ఎన్నో అభిరుద్ధి కార్యక్రమాలు చేసుకోవడం జరిగింది అందులో భాగంగానే కుషాయిగూడ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు ప్రతీ వీధికి రోడ్ నంబర్ బోర్డు లను ఏర్పాటు చేసుకోవడం జరిగింది అన్నారు. అలాగే ఎవరో వస్తారు ఎదో చేస్తారని వేచి చూసే రోజులు పోయినయ్ కుషాయిగూడలో ఏ అభివృద్ధి అయినా అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులందరం కలిసి కట్టుగా కుషాయిగూడ అభివృద్ధికి పాటు పడి ఇతర కాలనీ లకు దిటుగా కుషాయిగూడ అభివృద్ధికి పాటుపడతామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్, చల్లా వీరేషం, కొడకండ్ల యాదయ్య, చిత్తుల కిషోర్ గౌడ్, రాగుల వాసుదేవ ముదిరాజ్, చల్లా ప్రభాకర్, చల్లా వెంకటేష్, బలం అనిల్ బాబు, యావపురం రవి, లక్ష్మణ్ గౌడ్, చిదం బాలనర్సింహా వంశరాజ్, బ్రహ్మ చారి, సారా అనిల్ ముదిరాజ్, నాలచెరువుల జనార్ధన్, దయానంద్, నాలాచెరువుల రాకేష్ రాంగిరివార్ నర్సింగ్ రావు, బ్యాటరీ గోపాల్, పబ్బా చంద్రశేఖర్ , సారా శ్రీధర్ ముదిరాజ్, బుడంపల్లి వెంకటేష్ గౌడ్, కృత దినేష్, క్రాంతి, దుసరి శంకర్ గౌడ్, లావణం శ్రీనివాస్, దుసరి శ్రీకాంత్ గౌడ్, నేమురి లక్ష్మణ్ గౌడ్, సుదర్శన్ సార్, బాలకృష్ణ, సాకేత్ గౌడ్, రమేష్ చౌదరి, చల్లా లక్ష్మణ్, రాజేష్, బగారాం చాదరి, సోనుచాదరి, రాజు శర్మ,చల్ల నర్సింహా కేబుల్, నాలచెరువు శ్రీను, చల్లా సత్యనారాయణ, సన్నాయి శ్రీను పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ వి ఆర్ కె కృపాసాగర్‌కు ఘన వీడ్కోలు




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19

పదవీ విరమణోత్సవం సందర్భంగా బుధవారం హైకోర్టులో జస్టిస్ డా. వీఆర్‌కే కృపాసాగర్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన న్యాయసేవలను కొనియాడారు. 30 ఏళ్లకుపైగా న్యాయరంగంలో వివిధ హోదాల్లో సేవలందించిన కృపాసాగర్ కలిగించిన ముద్రను సీజే ప్రశంసించారు. జస్టిస్ కృపాసాగర్ మాట్లాడుతూ, తన వృత్తి జీవితం సంతృప్తికరమై మధురస్మృతులతో నిండిపోయిందని తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనంజయ, ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె. చిదంబరం ఆయన సేవలను అభినందించారు. న్యాయవాదుల సంఘం, హైకోర్టు ఉద్యోగుల సంఘం ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

## నా ఫోన్ ట్యాప్ చేశారు విని ఉంటే చెవుల్లో నుంచి రక్తాలు కారేవి ఎం.పీ



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19

నా ఫోన్ ట్యాప్ చేశారు.. విని ఉంటే చెవుల్లో నుంచి రక్తాలు కారేవి ఎం.పీ

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని బి.జె. పి.ఎం పి .ధర్మపురి అరవింద్ వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ పై రేవంత్ జరిపిస్తున్న సిట్ విచారణపై తనకు నమ్మకం లేదని చెప్పారు. 'నా ఫోన్ ట్యాప్ అవుతోందని Apple నుంచి అలర్ట్ మెసేజ్‌లు వచ్చాయి. తర్వాత జాగ్రత్తలు తీసుకున్నాం. కేసీఆర్, కేటీఆర్, కవిత గురించి నేను ఓపెన్‌గానే కాల్స్ మాట్లాడా. ఒకవేళ వాళ్లు ఆ మాటలు విని ఉంటే చెవుల్లో నుంచి రక్తాలు కారి ఉంటాయి' అని పేర్కొన్నారు.

## పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి, భవిష్యత్తు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఇదే స్ఫూర్తితో చదువుకోవాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి విద్యార్థులకు బోధించారు.......





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్, 18 నివాస్ న్యూస్ ప్రతినిధి:- కృషి, పట్టుదల, క్రమశిక్షణే మీ విజయానికి కారణమని, పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి, భవిష్యత్తు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఇదే స్ఫూర్తితో చదువుకోవాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి విద్యార్థులకు బోధించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి ఆకస్మికంగా జిల్లాలోని బాచుపల్లి, బౌరంపేట్ లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏగ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరు నేరుగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ స్కూల్ లో అన్ని సౌకర్యాలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కలెక్టరుకు బదులిస్తూ స్కూల్ లో స్పోర్ట్స్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఎగుడుదిగుడుగా ఉన్న గ్రౌండును లెవల్ చేయించాలని అడిగారు. విద్యార్థులు అడిగిన అంశాలను తప్పకుండా పూర్తి చేస్తామని కలెక్టరు తెలిపారు. స్కూలుకు అవసరమైన అంశాలతో నివేదిక తయారు చేసి తనకు అందించాలని స్కూలు ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. గతంలోనే అదనపు గదుల కొరకు నివేదిక పంపామని ప్రిన్సిపల్ తెలుపగా మళ్లీ నోటు పెట్టండి అవసరమైన వసతులను కల్పిస్తామని కలెక్టరు తెలిపారు.....


## రాహుల్‌కు ప్రధాని మోదీ బర్త్ డే విషెస్



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. 'ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని ఆకాంక్షిస్తున్నాను' అంటూ మోదీ ఎక్స్ వేదికగా గురువారం ట్వీట్ చేశారు. అలాగే కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు కూడా రాహుల్‌కు బర్త్ డే విషెస్ తెలియజేస్తున్నారు. కాగా, ఎక్స్‌లో ట్యాగ్ ట్రెండ్ అవుతోంది.

## జూన్ 28న పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించనున్న సీఎం రేవంత్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19

తెలంగాణ హైదరాబాద్‌లో గచ్చిబౌలి నుంచి కొండాపూర్ వరకు నిర్మించిన ఫ్లైఓవర్‌ను జూన్ 28న సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ ఫ్లైఓవర్‌కు దివంగత నాయకుడు పి.జనార్ధన్‌రెడ్డి (పీజేఆర్) ఫ్లైఓవర్‌గా నామకరణం చేశారు. ప్రారంభోత్సవానికి ముందే పెండింగ్‌లో ఉన్న అన్ని పనులు పూర్తి చేయాలని మేయర్ విజయలక్ష్మి సూచించారు. ఈ ఫ్లైఓవర్‌తో గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్య నుంచి వాహనదారులకు ఊరట లభించనుంది.

## తెలంగాణ ప్రభుత్వ 100 రోజుల ప్రణాళికలో భాగంగా, నాగారం మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి....









మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్, 19 నివాస్ న్యూస్ ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వ 100 రోజుల ప్రణాళికలో భాగంగా, నాగారం మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సి డి ఎం ఎ శ్రీమతి జ్యోష్న ,మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 3వ వార్డులోని పార్క్ లో బ్లాక్ ప్లాంటేషన్ మొక్కలు నాటినరు,విధి కుక్కల నియంత్రణ ఏ బి సి కెన్నెల్ సందర్శించి వాటికీ పిల్లలు కనకుండా ఆపరేషన్ చేయాలి సూచనలు చేసారు కంపోస్ట్ తయారీ కేంద్రాన్ని సందర్శించి అందులో నుండి వేస్ట్ వాటర్ పోవడానికి కాలువలాగా చేయాలని డిఈ సూచనలు చేశారు నాగారం మహిళా సంఘాల సమైక్యలతో ఇంటరక్షన్ సమావేశం ఏర్పరిచి మీరు తయారు చేస్తున్న వస్తువుల పైన మీ యొక్క సంఘాల పేర్లు అడ్రస్సులు ఫోన్ నెంబరు పెట్టాలని సంఘాలకు సూచనలు చేశారు, చేస్తున్న వస్తువులకు యొక్క ప్రాముఖ్యత గురించి ప్రచారం చేసి మీకు వస్తువులకు అమ్మకాలపై ప్రాధాన్యత చూపెట్టాలని మేడం గ్రూప్ సంఘాలకు సూచనలు చేశారు అదేవిధంగా మహిళ సమాఖ్య మరియు సర్ఫ్ యొక్క వస్తువులను చేసినటువంటి వంటలను గౌరవ ప్రాజెక్టు డైరెక్టర్ సందర్శించి చాలా సంతోషం వ్యక్తం చేశారు అదేవిధంగా కాలువలో రీసెల్టింగ్ వాటర్ ను సందర్శించి రేలింగు మరియు మెస్సు ఫెన్సింగ్ చేయాలని మేడం కోరినారు, కమిషనర్ రోడ్ వైడింగ్ పోతుంది మేడం అందులో భాగంగానే మెష్ తీసేసినామని చెప్పారు అదేవిధంగా వర్తక వ్యాపార లైసెన్సులు కూడా మేడం సందర్శించారు ప్రభుత్వ స్కూల్లో కూడా సందర్శించి న్యూరల్ పెయింటింగ్ ను మేడము చాలా సంతోషంగా వ్యక్తం చేశారు అదేవిధంగా నర్సరీలో చెట్లు పెద్దగా మొక్కలు ఉన్నాయి కానీ మీరు ఇండస్ట్రియల్ ఏరియాలో పార్కులు వచ్చిన మొక్కలు నాటినారు అని అఇంటరక్షన్

## మరోసారి రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం



జోగులాంబ గద్వాల జిల్లా నివాస్ న్యూస్ జూన్ 19

ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దని ఆందోళన చేసిన రైతుల చేతులకు సంకెళ్లు జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ కోర్ట్ వద్ద పెద్ద ధన్వాడ ఇథనాల్ కంపెనీ ఆందోళన కేసులో అరెస్ట్ అయిన వారికి సంకెళ్లు ఈరోజు రిమాండ్ ముగియడంతో అలంపూర్ కోర్టులో హాజరు పరిచిన పోలీసులు కోర్ట్ వద్దకు తీసుకొచ్చిన సందర్భంలో సంకెళు

## క్రిస్టినాకు మద్దతుగా ఆందోళనలు



బ్యూనస్ ఎయిర్స్ : అర్జెంటీనా మాజీ అధ్యక్షురాలు క్రిస్టినా ఫెర్నాండెజ్‌పై రాజకీయ కుట్రలకు వ్యతిరేకంగా భారీ నిరసనలు జరిగాయి. ఫెర్నాండెజ్‌ను సుప్రీంకోర్టు అవినీతి కేసులో దోషిగా తేల్చిన నేపథ్యంలో ఈ నిరసనలు వెల్లువెత్తాయి. ఆమెకు మద్దతుగా ఐరెస్‌లోని మేయోస్కేర్‌లో జస్టిసియాలిస్ట్ పార్టీ (పెరోనిస్ట్) ఆధ్వర్యాన నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. వీటిలో అన్ని తరగతుల ప్రజలు పాల్గొన్నారని ఆ పార్టీ శ్రేణులు వెల్లడించాయి.ఫెర్నాండెజ్‌కు మద్దతుగా దేశవ్యాప్తంగా జరిగిన నిరసనలకు కొంత మంది గవర్నర్లు, కార్మిక సంఘాలైన జనరల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ లేబర్ (సిజిటి), అర్జెంటైన్స్ వర్కర్స్ సెంట్రల్ యూనియన్ (సిటిఎ) మద్దతు తెలిపాయి.

## జస్టిస్ వర్మను అభిశంసించండి

న్యూఢిల్లీ : నివాస్ న్యూస్ ప్రతినిధి ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను తొలగించాలని సీనియర్ జడ్జిలతో ఏర్పడిన త్రిసభ్య కమిటీ సిఫార్సు చేసింది. ఈ ఏడాది మార్చి 14న జస్టిస్ వర్మ నివాసంలో కాలిపోయిన రూ.500 నోట్ల కట్టలు కన్పించిన విషయం తెలిసిందే. పంజాబ్ - హర్యానా, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు జస్టిస్ షీల్ నాగు, జస్టిస్ జీఎస్ సంధావాలియా, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అను శివరామన్‌లతో సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కమిటీ 55 మంది సాక్షులను విచారించింది. జస్టిస్ వర్మ స్టేట్‌మెంటును కూడా నమోదు చేసింది.

# తెలంగాణకు అన్యాయం జరగనివ్వం బీజేపీ ఎంపీలు డీకే అరుణ, రఘునందన్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19**

హైదరాబాద్,ఏపీ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుపై ఆల్ పార్టీ మీటింగ్ లో చర్చించిన అంశాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని బీజేపీ ఎంపీలు డీకే అరుణ, రఘునందన్ రావు తెలిపారు. బుధవారం ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్ తరువాత సెక్రటేరియెట్ లో మీడియా పాయింట్ దగ్గర ఎంపీలు మాట్లాడారు. తెలంగాణకు అన్యాయం చేసే ఏ అంశాన్ని కూడా తాము ఒప్పుకోబోమని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుతో తెలంగాణకు ఎదురవుతున్న ఇబ్బందులు ఏమిటి? ఈ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలి? ప్రాజెక్టును ఆపేలా కేంద్రంపై ఎలా ఒత్తిడి తీసుకురావాలి? తదితర కీలక అంశాలు మీటింగ్ లో చర్చకు వచ్చాయన్నారు. పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు మేం పాల్గొన్నామని డీకే అరుణ వెల్లడించారు. బనకచర్ల నిర్మాణం వల్ల తెలంగాణకు జరిగే అన్యాయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. గోదావరి నదిలో తెలంగాణ వాటా నీటి కేటాయింపుల్లో ఎంత మేర వాడుకున్నాము? గోదావరి నదిపై పూర్తి కావాల్సిన ప్రాజెక్టులెన్ని? ఎందుకు వాటిని పూర్తి చేయలేకపోయారు? ఈ ప్రాజెక్టులు పూర్తిస్థాయి అనుమతులు తెచ్చే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తనవంతు ప్రయత్నం ఎందుకు చేయలేదు? అనే విషయాలపై తాము వివరాలు అడిగామని ఎంపీలు డీకే అరుణ, రఘునందన్ రావు తెలిపారు. బనకచర్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్ని అంశాలను పరిశీలిస్తుందని ఎంపీలు వెల్లడించారు.

# సర్కార్ బడులకు పూర్వ వైభవం తేవాలి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19**

ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలు వేలాది మంది పిల్లలతో కళకళలాడేవి. ఊళ్లలో చదువుకోవడానికి పిల్లలకు సర్కారు బడులే ఉండేవి. పెద్దపెద్ద పట్టణాలలో మాత్రమే ఒకటి, రెండు ప్రైవేటు స్కూళ్లు ఉండేవి. అయినా ఎక్కువ మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకునేవారు. ధనవంతులు, పేదలు అన్న తేడా లేకుండా ఒక కుటుంబంలా అందరూ ఒకే దగ్గర విద్యనభ్యసించేవారు. ఇప్పుడు పెద్ద పెద్ద హోదాల్లో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్‌లతో పాటు.. ఉన్నతోద్యోగాలు చేస్తున్నవారిలో ఎక్కువ మంది సర్కారు బడుల్లో చదివినవారే. వ్యాపారాల్లోనూ దిగ్గజాలుగా ఎదిగి స్థిరపడినవారెందరో సర్కారు బడుల్లో చదివినవారే. అలాంటి సర్కారు బడులకు మళ్లీ పూర్వ వైభవం రావాలి. అది జరగాలంటే ప్రజలే చైతన్యవంతులు కావాలి. ఇటీవల కొంతమంది ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి ఆదర్శంగా నిలుస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 65 మంది విద్యార్థులుండగా, మూడు రోజుల్లోనే ఆ సంఖ్య 130కి చేరింది. ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎస్‌కే సయ్యద్ తన కూతురును, వీఆర్ఏగా పనిచేస్తున్న పెసర మహేష్ తన కుమారుడిని, నవోదయ పాఠశాలలో గెస్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్న పెద్దారపు సంపత్ తన కూతురును ప్రభుత్వ బడులలో చేర్పించారు. అలాగే సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు అందె అశోక్ తన కుమారుడిని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. గ్రామ, మండల స్థాయిలలోని అధికారులు, ఉపాధ్యాయులు తమ పిల్లలను అక్కడి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించిన పక్షంలో స్థానికులకు స్ఫూర్తి కలుగుతుంది. సర్కారు బడులకు పూర్వ వైభవం తెచ్చేలా ఉపాధ్యాయులు, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడితే, మార్పు తప్పకుండా వస్తుంది.

# కన్నీళ్లు పెట్టుకున్న కలెక్టర్




**ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ జూన్ 19**

బదిలీపై వెళ్తూ ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ కన్నీళ్లు పెట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరలవుతోంది. పౌరసరఫరాల శాఖ డైరెక్టర్గా వెళ్తున్న ఆయనకు కలెక్టరేట్లో ఉద్యోగులు వీడ్కోలు సభఏర్పాటు చేశారు. కలెక్టర్ ఆయన జిల్లాలో ఏడాదిలో తీసుకొచ్చిన మార్పులను ఏ.వి లో ప్రస్తావించడంతో ఎమోషనల్ అయ్యారు. కాగా వెల్ఫేర్ స్కూళ్లు, గ్రామాల్లో నిత్యం పర్యటిస్తూ కలెక్టర్గా ఆయన మంచిపేరు తెచ్చుకున్నారు.

# ‘ఆపరేషన్ సింధు’!

న్యూఢిల్లీ : ఇరాన్ – ఇజ్రాయిల్ మధ్య యుద్ధం తీవ్రతరమవడంతో ఇరాన్‌లో చిక్కుకుపోయిన 110మంది భారతీయ విద్యార్థులు గురువారం స్వదేశానికి చేరుకున్నారు. ఆర్మేనియా రాజధాని యెరవాన్ నుంచి విద్యార్థులంతా ప్రత్యేక విమానంలో బుధవారం బయలుదేరారు. గురువారం తెల్లవారు జామున వీరంతా ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీ య విమానాశ్రయానికి చేరుకున్నారు. భారత్‌కు తిరిగివచ్చిన 110మందిలో 94మంది జమ్ముకాశ్మీర్‌కు చెందినవారే. ఇరాన్‌లో మిగిలిన భారతీయులను కూడా త్వరలోనే తిరిగి తీసుకురావాలని ప్రభుత్వాన్ని ఆ విద్యార్థులు కోరారు. జమ్ముకాశ్మీర్ విద్యార్థుల కోసం అక్కడి ప్రభుత్వం బస్సులు ఏర్పాటు చేయడంతో, విమానం ఏర్పాటు చేసి వుండాల్సిందంటూ గత కొన్ని రోజులుగా ప్రయాణంలో ఉన్న విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇందిరాగాంధీ విమానాశ్రయంలో తమ పిల్లల రాక కోసం అతృతగా వేచి చూస్తున్న తల్లిదండ్రులు, వారిని వారి రాష్ట్రాలకు పంపడానికి వచ్చిన అధికారులు, ఎస్కార్టులతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది.

# వివాహేతర సంబంధం నలుగురి ప్రాణాలు తీసింది



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19**

కుమార్తె వేరేవ్యక్తితో వెళ్లిపోవడంతో మనస్తాపంతో ఆమె తల్లి, అవ్వ ఇద్దరు మనవరాళ్లను చంపి ఆపై ఉరేసుకొన్న విషాదఘటన తమిళనాడు రాష్ట్రంలో దిండుక్కల్ జిల్లాలో చోటుచేసుకుంది.

పోలీసుల కథనం మేరకు..

ఒట్టన్‌సత్రం సమీపంలోని చిన్నకులిప్పట్టికి చెందిన పవిత్ర(27)కు తొమ్మిదేళ్ల కిందట వివాహామైంది. దంపతుల మధ్య గొడవల కారణంగా పుట్టింటికి వచ్చేసింది. కొద్దినెలలుగా పవిత్ర తన కుమార్తెలు లిథిక్సా(8), దీపికా(5)తో చిన్నకులిప్పట్టిలోని తల్లి కాళీశ్వరి ఇంట్లో ఉంటోంది. మంగళవారం బయటకెళ్లిన పవిత్ర తిరిగి రాలేదు. ఆమె వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకొని వెళ్లిపోయినట్లు తెలుసుకున్నారు. మనస్తాపం చెందిన కాళీశ్వరి(47), తన తల్లి చెల్లమ్మాల్(65)తో కలిసి మనవరాళు లిథిక్సా, దీపికాను ఉరికి వేలాడదీసి, ఆపై వారిద్దరు కూడా ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. బుధవారం ఉదయం సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్ట్‌మార్టానికి తరలించి విచారణ చేపట్టారు. పవిత్ర కోసం గాలిస్తున్నారు.


# మదనపల్లెలో భర్తను హత్యచేసిన భార్య అరెస్ట్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 19**

మదనపల్లెలో భర్తను హత్య చేసిన భార్యను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టుకు సంబంధించి బుధవారం రాయచోటిలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వివరాలు వెల్లడించారు. మదనపల్లె బసినికొండలో ఉటున్న రియల్టర్ గంగాధర్ ఇతర మహిళలతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. దీంతో గంగాధర్ భార్య అనిత (27) తన ప్రియుడు రెడ్డి రామ్, మహేశ్తో కలసి పతకం ప్రకారం మత్తు మాత్రలు ఇచ్చి ఆదివారం హత్య చేశారు.

# క్వాంటమ్ కమ్యూనికేషన్లో భారత్ సక్సెస్!



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19**

ప్రపంచంలోనే అత్యంత సురక్షిత సమాచార బదిలీ విధానమైన క్వాంటమ్ కమ్యూనికేషన్ రంగంలో భారత్ ముందడుగు వేసింది. DRDO, ఢిల్లీ IIT సంయుక్తంగా క్వాంటమ్ కమ్యూనికేషన్ను విజయవంతంగా పరీక్షించాయి. ఇది సక్సెస్ చేసిన శాస్త్రవేత్తలను కేంద్రమంత్రి రాజ్నాథ్ సింగ్ అభినందించారు. ఈ టెక్నాలజీతో హ్యాకింగ్కు అందకుండా రహస్యంగా డేటా మార్పిడికి అవకాశం ఉంటుంది. ఈ కమ్యూనికేషన్ కాంతి అణువు (ఫొటాన్) ఆధారంగా డేటాను చేరవేస్తుంది.

# విద్యార్థులకు గుడ్ న్యూస్ ఫీజుల పెంపునకు బ్రేక్!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19**

రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపునకు బ్రేక్ పడింది. ఈ ఏడాది కూడా పాత ఫీజులతోనే కౌన్సెలింగ్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ (టి ఏ ఎఫ్ ఆర్ సి ) ఫీజుల పెంపు ప్రతిపాదనలు సరిగ్గా చేయకపోవడంతో ఈ నిర్ణయం తీసుకుంది. అటు రీయింబర్స్మెంట్ బకాయిల కోసం ప్రైవేట్ కాలేజీలు 30 మంది సభ్యులతో ఫెడరేషన్ ఏర్పాటు చేశాయి.

# ఇదెక్కడి న్యాయం? ఎయిర్ పోర్టులో ఏర్పాటులో ఏపీకి పైసల సంచి తెలంగాణకు మొండిచెయ్యి

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 19**




ఏపీలోని తాడెపల్లిగూడెం ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు రూ.1,570 కోట్లు మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు పైసా ఇవ్వని మోదీ సర్కార్ రాష్ట్ర ప్రభుత్వంపైనే రూ. 205 కోట్ల భూ సేకరణ భారం రామగుండం, నిజామాబాద్?, భద్రాద్రి కొత్తగూడెం ఎయిర్‌పోర్టులకూ నో హెల్ప్ వరంగల్?, ఎయిర్‌పోర్టుల ఏర్పాటు విషయంలో ఏపీపై వల్లమాలిన ప్రేమ చూపుతున్న కేంద్రం.. తెలంగాణను మాత్రం ఎట్టికి వదిలేస్తోంది. తెలంగాణ మొత్తంలో హైదరాబాద్‌లో ఒకే ఒక్క ఎయిర్‌పోర్ట్ ఉండగా.. ఇటీవలే వరంగల్‌లోని మామునూరు, రామగుండంలో ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఇక్కడివరకు బాగానే ఉన్నా.. ఏపీలో ఏర్పాటు చేసే విమానాశ్రయానికి వందల కోట్లు కేటాయించిన కేంద్రం.. తెలంగాణలోని ఎయిర్‌పోర్టులకు మాత్రం నయాపైసా ఇవ్వడం లేదు. పైగా భూసేకరణ ఖర్చును సైతం రాష్ట్ర ప్రభుత్వమే భరించుకోవాలని ఉచిత సలహాలిస్తోంది.

ఏపీలోని తాడేపల్లిగూడెం ఎయిర్‌పోర్టుకు రూ.1,570 కోట్లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే ఏడు ఎయిర్‌పోర్టులు సేవలు అందిస్తున్నాయి. ఇందులో విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతిలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులు ఉండగా... కర్నూలు, కడప, పుట్టపర్తి, రాజమండ్రి దేశీయ విమానాశ్రయాలుగా కొనసాగుతున్నాయి. తాజాగా ఉడాన్ పథకం కింద పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో మరో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

దీనికి సంబంధించి ఉంగుటూరు మండలంలో 1,123 ఎకరాల అటవీ భూములను గుర్తించారు. ఇవన్నీ ప్రభుత్వ భూములే అయినప్పటికీ.. ఈ భూములను ఎయిర్‌పోర్ట్‌కు ఇవ్వాలంటే అందుకు రెట్టింపు భూములను కేంద్ర అటవీ మంత్రిత్వ శాఖకు అప్పగించాల్సి ఉంటుందని చెబుతున్నారు. తాడేపల్లిగూడెంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు ముందుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం.. దానికి అవసరమైన భూసేకరణ ఖర్చును సైతం తామే భరిస్తోంది. ఇందుకోసం మోదీ సర్కార్? ఏకంగా రూ.1,570.64 కోట్లు మంజూరు చేసింది. ఇదే విషయాన్ని అక్కడి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మంగళవారం వెల్లడించారు.

మామునూరులో 253 ఎకరాలకు నో ఫండ్స్

తెలంగాణలో మామునూరు ఎయిర్‌పోర్ట్‌ను తిరిగి ప్రారంభించేందుకు సుమారు 20 ఏండ్ల ప్రయత్నాలు జరిగాయి. అయితే హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు 150 కిలోమీటర్ల దూరం వరకు మరో ఎయిర్‌పోర్ట్ ఉండకూడదని జీఎంఆర్ సంస్థతో చేసుకున్న ఒప్పందంతో కొంత ఇబ్బంది ఏర్పడింది. మరో వైపు 45 ఏండ్ల కిందే మామునూరు ఎయిర్‌పోర్ట్ మూతపడడంతో భూములు అన్యాక్రాంతమయ్యాయి. ఈ క్రమంలో ఎయిర్‌పోర్ట్ పునఃప్రారంభానికి 949.14 ఎకరాలు అవసరం అవుతాయని తేల్చగా ప్రస్తుతం 696.14 ఎకరాల భూములు అందుబాటులో ఉన్నాయి.మరో 280.30 ఎకరాలు సేకరించాల్సి ఉండగా.. ప్రభుత్వ భూములు పోను ఫైనల్?గా 220 ఎకరాల సాగు భూమి, మరో 33 ఎకరాల వరకు ప్లాట్లతో కలిపి మొత్తం 253 ఎకరాలు సేకరించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో జీఎంఆర్? సంస్థతో ఉన్న 150 కిలోమీటర్ల ఒప్పందాన్ని కాంగ్రెస్ సర్కార్ క్లియర్ చేసింది. ఇదే టైంలో భూసేకరణ విషయంలో కేంద్రం మెలిక పెట్టింది. మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణం జరగాలంటే అందుకు అవసరమైన 253 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వమే సేకరించి ఎయిర్?పోర్ట్ అథారిటీ ఆఫ్? ఇండియా(ఏఏఈ)కు అప్పగించాలని చెప్పింది.


దీంతో భూసేకరణ కోసం రూ.205 కోట్లు మంజూరు చేస్తూ గతేడాది నవంబర్? 17న కాంగ్రెస్? ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే 220 ఎకరాలకు సంబంధించిన 309 మంది రైతులు, 61,134.5 గజాల కమర్షియల్? ప్లాట్లకు సంబంధించిన 50 మంది ప్రభుత్వం ఇచ్చే పరిహారం సరిపోవడం లేదంటూ ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రూ.205 కోట్లే కాకుండా మరో రూ.200 కోట్లు కేటాయించాల్సిన అవసరం ఏర్పడింది.

తెలంగాణపై కేంద్రం వివక్ష

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతంలో ఎయిర్?పోర్టుల నిర్మాణంపై వివక్షచూపుతోంది. విమానాశ్రయాల ఏర్పాటుకు అనుమతులు ఇస్తున్న కేంద్రం.. అందుకు అవసరమైన, భారీ బడ్జెట్‌తో కూడుకున్న భూసేకరణ ఖర్చును మాత్రం రాష్ట్ర ప్రభుత్వం నెత్తినే రుద్దుతోంది. ఏపీలో ఇప్పుడున్న ఏడు ఎయిర్?పోర్టులను 14కు పెంచుకునేలా ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. తాడేపల్లిగూడెం విమానాశ్రయానికి అవసరమయ్యే భూసేకరణకు రూ.1,570 కోట్లు భరించిన కేంద్రం.. వినుగొండ, దగదర్తి, ఒర్వకల్లు, కుప్పంతో పాటు భోగాపురంలోనూ అంతర్జాతీయ విమానాశ్రయాల ఏర్పాటుకు సహకరించేందుకు రెడీగా ఉంది. కానీ తెలంగాణలో హైదరాబాద్ తర్వాత మామునూరులో నిర్మించబోయే ఎయిర్‌పోర్ట్‌కు 253 ఎకరాల భూసేకరణకు నయా పైసా కేటాయించడం లేదు. అయితే ఏపీకి చెందిన ఎంపీ కింజారపు రామ్మోహన్‌నాయుడు మోదీ మంత్రివర్గంలో పౌరవిమానయాన శాఖ మంత్రిగా కొనసాగుతుండడం వల్లే ఆ రాష్ట్రానికి భారీ మొత్తంలో నిధులిస్తూ.. తెలంగాణను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రం నుంచి మోదీ ప్రభుత్వంలో మంత్రులుగా కొనసాగుతున్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్ స్పందించి ఎయిర్?పోర్ట్ భూ సేకరణ నిధుల విషయంతో పాటు నిజామాబాద్?, రామగుండం, భద్రాద్రి కొత్తగూడెంలో ఎయిర్‌పోర్టులకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారు.

# మహబూబాబాద్ జిల్లాలో సభ్యసమాజం తలదించుకునే దారుణ ఘటన చోటుచేసుకుంది


**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 19**



మహబూబాబాద్ జిల్లాలో సభ్యసమాజం తలదించుకునే దారుణ ఘటన చోటుచేసుకుంది. కన్న కూతురి ప్రేమ వ్యవహారానికి అడ్డుచెప్పాడన్న కోపంతో సొంత కుటుంబ సభ్యులే ఓ వ్యక్తిని దారుణంగా కొట్టి చంపారు. ఈ దారుణమైన సంఘటన మరిపెడ మండలం డీఎస్ఆర్ జెండాల్ తండాలో మంగళవారం జరిగింది. ఈ హత్య తాలూకు వివరాలను మరిపెడ సీఐ రాజ్‌కుమార్‌గౌడ్ మీడియాకు వెల్లడించారు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం డీఎస్ఆర్ జెండాల్ తండాకు చెందిన ధారావత్ కిషన్ (40)కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొద్ది రోజుల క్రితం కిషన్ చిన్న కుమార్తె పల్లవి అదే తండాకు చెందిన భూక్య సురేశ్ అనే యువకుడితో తరచూ ఫోన్‌లో మాట్లాడుతుండటాన్ని గమనించాడు. ఈ విషయంపై కుమార్తెను కిషన్ మందలించాడు. దాంతో తన ప్రేమను తండ్రి అంగీకరించడం లేదని పల్లవి తీవ్ర ఆగ్రహానికి గురైంది.ఈ క్రమంలోనే కిషన్ భార్య కావ్య, ఇద్దరు కుమార్తెలు రమ్య, పల్లవి, ఆమె ప్రియుడు భూక్య సురేశ్, మరో ఇద్దరు యువకులు బోడ చందు, దేవేందర్ కలిసి కిషన్‌పై దాడికి పాల్పడ్డారు. అందరూ కలిసి కిషన్‌ను తీవ్రంగా కొట్టడంతో అతను అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. తీవ్ర గాయాలపాలైన కిషన్‌ను అతని తల్లి సాంకి మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే కిషన్ ప్రాణాలు కోల్పోయాడు.ఈ ఘటనపై మృతుడు కిషన్ తల్లి సాంకి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కిషన్ భార్య కావ్య, కుమార్తెలు రమ్య, పల్లవి, పల్లవి ప్రియుడు భూక్య సురేశ్‌తో పాటు దాడిలో పాల్గొన్న బోడ చందు, దేవేందర్‌లపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కుటుంబ కలహాలు, ముఖ్యంగా ప్రేమ వ్యవహారాలు ఇంతటి దారుణానికి దారితీయడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# ఓటర్ ఐడీ కార్డులుఎన్నికల సంఘం కీలక ప్రకటన

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19**




హైదరాబాద్ ఓటర్లకు ఐడీ కార్డులు త్వరితగతిన అందించేందుకు కొత్త విధానాన్ని ప్రారంభించినట్లు ఎన్నికల సంఘం బుధవారం ప్రకటించింది. ఎన్నికల రిజిస్టర్లో దరఖాస్తుకు సంబంధించిన మార్పులు జరిగిన 15 రోజుల్లోపే ఓటర్ ఐడీ కార్డులు ( ఈ పి ఐ సి) ఓటర్లకు చేరేలా ఈ కొత్త విధానం తీసుకొచ్చినట్లు పేర్కొంది. కొత్తగా ఓటర్లుగా నమోదు చేసుకున్న వారితో సహా, ఇప్పటికే ఉన్న ఓటరు వివరాల్లో మార్పులు చేసిన వారికి కూడా 15 రోజుల్లోనే కార్డును డెలివరీ చేస్తామని వెల్లడించింది. ప్రస్తుతం ఓటర్లకు ఓటర్ ఐడీ కార్డులు అందడానికి ఒక నెలకు పైగా సమయం పడుతోందని అధికారులు చెబుతున్నారు. అయితే, ఈ కొత్త వ్యవస్థ ద్వారా ఈ ప్రక్రియను వేగవంతం చేయబోతున్నారు. ఈ కొత్త విధానంలో, ఓటర్ కార్డు తయారవడం నుంచి ఓటరుకు అందే వరకు ప్రతి దశలో పర్యవేక్షించడం కోసం రియల్ టైమ్ ట్రాకింగ్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు ఈసీ వివరించింది. ఈ ప్రక్రియను ఎన్నికల రిజిస్ట్రేషన్ ఆఫీసర్ పర్యవేక్షిస్తారు. అంతేకాక, ప్రతి దశలో ఓటర్లకు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందేలా ఏర్పాట్లు చేశారు. తద్వారా ఓటర్లు తమ ఓటర్ ఐడీ కార్డు స్థితిని తెలుసుకోవడానికి వీలవుతుంది.

## ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (APSWREIS) కడప -అన్నమయ్య జిల్లాలు

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 19

ప్రవేశ ప్రకటన – 2025–26 డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులాల్లో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు (ఇంగ్లీష్ మీడియం) ఖాళీలకు బాలురు మరియు బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.

అర్హత – ఎంపిక: ప్రవేశ పరీక్ష ఆధారంగా ఎంపిక

దరఖాస్తుల గడువు:19.06.2025 నుండి 23.06.2025 వరకు

ప్రవేశ పరీక్ష తేదీ: 25.06.2025 (ఉ. 10:00 మ. 12:00)

పరీక్ష కేంద్రాలు బాలికలు – చిన్నచౌక్ గురుకులం బాలురు – రామాపురం గురుకులం

వివరాలకు సంప్రదించండి జిల్లా సమన్వయ అధికారి లేదా సంబంధిత గురుకులాల ప్రధానాచార్యులు.

# పీలో కొత్త రేషన్ కార్డులపై రాష్ట్రవ్యాప్తంగా సర్వే



**అమరావతి నివాస్ న్యూస్ జూన్ 19**

ఏపీలో గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో కొత్త రేషన్ కార్డుపై రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం సర్వే చేయిస్తోంది. ఈ-కేవైసీ నమోదుతో కొత్త రేషన్ కార్డులను ఇవ్వనుంది. ఈ సర్వే ఆధారంగా బోగస్ రేషన్ కార్డులను ఏరివేసే పనిలో ప్రభుత్వం ఉంది. అర్హులైన వారికే కొత్త రేషన్ కార్డులు జారీ చేయనుంది. రేషన్ కార్డులు ఉన్న వారికి బియ్యం, చక్కెర, కందిపప్పు వంటివి అందిస్తోంది. కాగా, గత నెల నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరిస్తోంది.

# 'వామ్మో నర్సరీకి రూ.50వేల ఫీజు' ఓ తండ్రి ఆవేదన



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19**

హెచ్ వై డి లో ప్రైవేటు స్కూళ్లు భారీగా ఫీజులు వసూలు చేస్తున్నాయంటూ లో నెటిజన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తన పిల్లాడిని నర్సరీలో జాయిన్ చేసేందుకు వెళ్తే అన్ని కలిపి రూ.50వేలకు పైగా ఫీజు చెప్పారని ఓ నెటిజన్ పోస్ట్ చేశారు. అసలు నర్సరీ పిల్లవాడికి రూ.4,200 విలువ చేసే బుక్స్ ఎందుకని అసహనం వ్యక్తం చేశారు. దాదాపు అన్ని స్కూళ్లలోనూ ఇదే పరిస్థితి ఉందని పలువురు కామెంట్లు చేస్తున్నారు.

# సైకోలను తయారుచేసే ఫ్యాక్టరీగా వైసీపీమంత్రి లోకేశ




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 19**

జగన్ పల్నాడు పర్యటన సందర్భంగా వైసీపీ శ్రేణులు ప్రదర్శించిన ఫ్లెక్సీలపై మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. 'యథా అధినేత.. తథా నాయకులు, కార్యకర్తలు. సైకోలను తయారుచేసే ఫ్యాక్టరీగా వైసీపీ మారింది. ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా పద్ధతి మారలేదు. ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేసే విధంగా వ్యవహరించడం దారుణం. ప్రజా పాలనలో ఇలాంటి చర్యలను ఉపేక్షించం' అని Xలో స్పష్టం చేశారు.

# ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఛార్జీలు పెరిగాయని ఆవేదన




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19**

తెలంగాణలో బస్ టికెట్ ధరలు పెరిగాయని పలువురు వాపోతున్నారు. ఎక్స్ప్రెస్ సర్వీసుల్లో రూ.10అదనంగా తీసుకుంటున్నారని ఫిర్యాదు చేస్తున్నారు. ఇప్పటికే టోల్ గేట్లు ఉన్న మార్గాల్లో ఒక్కో టోల్ గేటుకు రూ.10 చొప్పున కలెక్ట్ చేస్తున్నారని, మళ్లీ ఛార్జీలు పెంచడమేంటని ప్రశ్నిస్తున్నారు. కి.మీల రేషనలైజేషన్ పేరిట టికెట్ ధరలు పెంచినట్లు తెలుస్తోంది. దీనిపై టి ఎస్ ఆర్టి సి. అధికారులుక్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

# విమానం కూలడంపై టాటా గ్రూప్ ఛైర్మన్ కీలక వ్యాఖ్యలు



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19**

జూన్ 12న అహ్మదాబాద్లో ఎయిర్ ఇండియా విమానం కూలిన ఘటనపై ఆ సంస్థ ఛైర్మన్ చంద్రశేఖరన్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'చాలామంది రెండు ఇంజిన్స్ ఫెయిలయ్యాయనే కన్ క్లూజన్కి వస్తున్నారు. నిజానికి ఆ ఫ్లైటికి రైట్ ఇంజిన్ 2025 మార్చిలోనే కొత్తది అమర్చారు. లెఫ్ట్ ఇంజిన్కు 2023లో సర్వీస్ చేశారు. మళ్లీ 2025 డిసెంబర్లో సర్వీస్ చేయాలి. రెండు ఇంజిన్లు మంచి కండిషన్లోనే ఉన్నాయి' అని వెల్లడించారు.

# నేడు ఎస్ ఐ టి విచారణకు హాజరుకానున్న ప్రభాకర్ రావు, ప్రణీత్ రావు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19**

నేడు ఎస్ ఐ టి విచారణకు హాజరుకానున్న ప్రభాకర్ రావు, ప్రణీత్ రావు తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పెషల్ ఇంటరాగేషన్ టీమ్ (ఎస్ ఐ టి) దూకుడు పెంచింది. గురువారం మరోసారి ప్రభాకర్ రావు ను సిట్ విచారించనుంది. బుధవారం 8 గంటల పాటు ప్రణీత్‌రావును ప్రశ్నించిన సిట్.. గురువారం ప్రభాకర్‌రావు, ప్రణీత్‌రావును కలిపి విచారించనుంది. ఉ.11 గంటలకు ప్రభాకర్ రావు, ప్రణీత్‌రావు సిట్ ఎదుట హాజరుకానున్నారు. విచారణలో భాగంగా వీరిద్దరూ ఇవ్వనున్న సమాచారంపై ఆసక్తి నెలకొంది.

# వైసిపి మాజీ సీఎం జగన్ పై సీఎం చంద్రబాబు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 19**

వైసీపీ, మాజీ సీఎం జగన్ పై సీఎం చంద్రబాబు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'ఎవరైనా నేరాలను ప్రోత్సహిస్తారా? చంపండి, నరకండి అని ఎవరైనా మాట్లాడతారా? గంజాయి, బెట్టింగ్ బ్యాచ్, రౌడీలకు విగ్రహాలు పెడుతున్నారు. రౌడీయిజం చేసేవాళ్ల, చట్టాన్ని ఉల్లంఘించే వాళ్లను వదిలేయాలా? అలాంటి వారిని హీరోలుగా చిత్రీకరిస్తారా? ఉన్మాదులుగా మారిన వారిని మార్చగలమా? ఇలాంటి వారిని వదలం. తాట తీస్తాం' అని హెచ్చరించారు.

# ప్రజల నుండి నేర్చుకోవాలి

అమరావతి :నివాస్ న్యూస్ ప్రతినిది సమస్యలను తెలుసుకునేందుకు విస్తృతంగా ప్రజల్లోకెళ్లాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజల నుంచే నేర్చుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఇక్కడి ఎంబివికెలో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర విస్తృత సమావేశం రెండవ రోజు గురువారం ప్రతినిధులను ద్దేశించి రాఘవులు ప్రసంగించారు. కర్తవ్యాల సాధనకు నిర్దేశించుకున్న ప్రణాళికను అమలు చేయాలని, అందుకు పై నుంచి కింది వరకు యావత్ యంత్రాంగం కదిలి పని చేయాలని కోరారు. ఆలోచనలో మార్పు రావాలని సూచించారు%ొ% కర్తవ్యాలపై శ్రద్ధ వహించాలి. కొన్ని ప్రతిబంధకాలు ఎదురైనా దీక్షతో ముందుకు సాగాలి. ప్రణాళిక వేసుకుంటేనే సరిపోదు. అమలుకు తమ పాత్ర ఏమిటో ఎవరికి వారు గుర్తించి నిర్ణయించుకోవాలి. ఆ విధంగా ప్రతి ఒక్కరికీ స్పష్టత రావాలి. ఎవరు ఏమి చేస్తారో పని విభజన చేసుకోవాలి. అన్ని పనులూ ఒక్కరే చేయాలనుకునే ధోరణిని విడనాడి చిన్న చిన్నవిగా విభజించుకొని అవి పూర్తయ్యేవరకు వాటిపైనే కేంద్రీకరించాలి. క్రియాశీలంగా ఆలోచించాలి. ప్రజారంగాలు స్వతంత్రంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రయత్నించాలి. ప్రజలతో సజీవ సంబంధాలు, పరిచయాలు పెంచుకోవాలి అని రాఘవులు వివరించారు.

# మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ శ మిక్కిలినేని మను చౌదరిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాజూన్, 19నివాస్ న్యూస్ ప్రతినిధి:- ఇటీవల మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ శ్రీ మిక్కిలినేని మను చౌదరీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఈ రోజు అంతాయిపల్లి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు, వారితో పాటు డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి ,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రా రెడ్డి ,ఉప్పల్,కుకట్ పల్లి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల కాంగ్రెస్ ఇంఛార్జిలు మందుముల పరమేశ్వర్ రెడ్డి ,బండి రమేష్ ,కోలన్ హనుమంత్ రెడ్డి ,మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి

పీసరి మహిపాల్ రెడ్డి ,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# గీసుకొండ మండలం తహశీల్దార్ కార్యాలయం కి తమ వ్యక్తిగత పని మీద వచ్చిన మాజీ ఎం ఎల్ సి కొండా మురళీధర్ పటేల్

**వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 19**

ఈ రోజు గీసుకొండ మండలం తహశీల్దార్ కార్యాలయం కి తమ వ్యక్తిగత పని మీద వచ్చిన మాజీఎం ఎల్ సి మురళీధర్ పటేల్ కొండమురళి వస్తున్నారని తెలియడం తోనే అశేషంగా వచ్చిన మాజీ ఏం.పి.టి.సిలు,సర్పంచ్లులు,వార్డు మెంబర్లు అభిమానులు,కార్యకర్తలు యూత్ నాయకులు తమ అభిమాన నాయకుణ్ణి చూడడానికి తరలివచ్చారు. అక్కడి నుండి మరియపురం గంట.శేషగిరి రావు గారు చనిపోయారని తెలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చి వారికి ఆదాయం మీకు ఏ ఆపద వచ్చినా నేను ఉన్న మా ఇంటికి నేరుగా రండి.నా ఇంటి తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయి అని పరకాల నియోజకవర్గ ప్రజలు ఎప్పుడూ వచ్చిన నేను ఉన్న అని ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు రడం. భరత్, వీరగోనిరాజకుమార్,అల్లం.మర్రెడ్డి. వీరరావు,సర్పంచులు గాజర్ల.గోపి,బోనాల.అశోక్, కోల.కుమారస్వామి, డోలే.చిన్ని,దౌడు.బాబు, బాధవత్. రవీ,గోనె మల్లారెడ్డి,సొసైటీ ఛైర్మన్ వీరస్వామి,రడం.శ్రీధర్ పొగాకు బిక్షపతి, కక్కెర్ల.సురేష్,సాంబయ్య, దూలం.అనిల్, తాళ్ళపెల్లి.అనిల్,బోడిగే.శోభన్, బోగి.శ్రీను,రాఘవేంద్ర,రాజు,



దర్శనల.రాజు, బొందలు,కందికొండ.రాజు, కమలాకర్, దౌడు.సునిల్,ప్రభాకర్, పులి.సూరయ్యగ్రామ పార్టీ అధ్యక్షుడు పెండారెడ్డి జ్యోజి రెడ్డి, మాజీ సర్పంచ్ రాగుసాల నర్సింగరావు, తిరుమల రెడ్డి దిలీప్ రెడ్డి, బిట్ల శివప్రసాద్, రంపిస మదన్ మోహన్,పులిచేరి రాజు, బిట్ల కరుణాకర్, పులి చేరి రాకేష్, ఆడేపు రామనాథం, కౌడగాని మోహన్ రావు, కౌడగాని బాలరాజు,తిరుమల్ రెడ్డి మర్రెడ్డి, జ్యోజీ రెడ్డి, స్లీవారెడ్డి,,గీసుకొండ మండల యూత్ అధ్యక్షుడు, మంద.అనిల్, పీసల.రాజు పేర్ల.శ్రవణ్,కార్తీక్,రణధీర్,చింటూ, రఘు, ప్రశాంత్,శ్రీధర్,చోటు, నాగరాజుజి కళ్యాణ్,గుర్రం. దిలీప్, శివ,విఠల్, ఉదయ్,అజయ్ కొండా అభిమానులు పాల్గొన్నారు.

# ఫోన్‌ట్యాపింగ్ కేసులో బిగుస్తున్న ఉచ్చు

**డీజీపీ, అడిషనల్ డీజీపీల వాంగ్మూలాలు నమోదు**
**జితేందర్, అనిల్‌కుమార్‌ల స్టేట్‌మెంట్లు రికార్డు చేసిన సిట్**
**మరో ఇద్దరు కాంగ్రెస్ నాయకుల వాంగ్మూలాలు కూడా**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19**

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో రోజురోజుకూ కీలకమైన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా రాష్ట్ర డీజీపీ జితేందర్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్(ఎస్పీఎఫ్) అదనపు డీజీ అనిల్ కుమార్‌ల వాంగ్మూలాలను ఈ కేసుకు సంబంధించి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిట్) అధికారులు నమోదు చేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా జితేందర్, రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్‌గా అనిల్ కుమార్‌లు బాధ్యతలను నిర్వహించారు. ఆ సమయంలో సంఘవిద్రోహ శక్తులు, నిషేధిత మావోయిస్టుల ఫోన్‌ట్యాపింగ్‌ను జరిపే ప్రక్రియను పర్యవేక్షించే రివ్యూ కమిటీలో జితేందర్, అనిల్ కుమార్‌లు కూడా సభ్యులుగా ఉన్నారు. దీంతో ఆ సమయంలో పెద్ద ఎత్తున మావోయిస్టుయేతర ప్రముఖులకు సంబంధించి ఫోన్‌ట్యాపింగ్ జరిపినట్టు తాజా దర్యాప్తులో వెలుగు చూసింది. ఈ నేపథ్యంలో రివ్యూ కమిటీ సభ్యులుగా ఉన్న జితేందర్, అనిల్ కుమార్‌ల దృష్టికి ఈ విషయం వచ్చిందా? అప్పటి ఎస్ఐబీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు తాను నిర్వహించిన ఫోన్‌ట్యాపింగ్‌లకు సంబంధించిన సమాచారాన్ని తన పైఅధికారుల దృష్టికి తీసుకొచ్చారా.. లేదా.. మొదలైన కోణాల్లో సిట్ అధికారులు వారి నుంచి వాంగ్మూలాన్ని నమోదు చేసినట్టు తెలిసింది. అయితే, దాదాపు 600కు పైగా ఫోన్ నెంబర్లను రివ్యూ కమిటీకి సమర్పించి, ఇవన్నీ కూడా మావోయిస్టులు,




మావోయిస్టు సానుభూతిపరులకు సంబంధించినవి గా అప్పటి ఎస్ఐబీ అధికారులు సమాచారమిచ్చినట్టు సిట్ దృష్టికి వచ్చిందని తెలిసింది. ఈ సందర్భంగా జితేందర్, అనిల్ కుమార్‌ల నుంచి కీలకమైన సమాచారాన్ని సిట్ అధికారులు వాంగ్మూలంగా సేకరించారని తెలుస్తోంది. బీఆర్ఎస్ హయాంలో డీజీపీగా పని చేసిన సీనియర్ ఐపీఎస్ మహేందర్‌రెడ్డి వాంగ్మూలాన్ని కూడా నమోదు చేయాలని సిట్ అధికారులు నిర్ణయించినట్టు సమాచారం. ఇదిలా ఉంటే, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జైపాల్‌తో పాటు మరో నాయకుడు సైదులు బుధవారం సిట్ కార్యాలయానికి వచ్చి తమ ఫోన్లు కూడా ట్యాపింగ్ జరిగినట్టు వాంగ్మూలమిచ్చారు. కాగా, బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్‌రావులు సిట్ ఎదుట వాంగ్మూలాన్ని ఇవ్వటానికి రాలేదని అధికార వర్గాలు తెలిపాయి. తర్వాత వస్తారేమోనని అధికారులు అభిప్రాయపడ్డారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన బీఆర్ఎస్ నేతలు





**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19**

రంగారెడ్డి జిల్లాలోని పలు మండలాల్లో రైతులకు రైతుభరోసా నిధులు జమ కాలేదని, వెంటనే అందరు రైతులకు రైతు భరోసా డబ్బులు జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసిన బీఆర్ఎస్ నాయకులు సబితా ఇంద్రారెడ్డి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి

# అధికారిక కార్యక్రమంలో 'ఆర్ఎస్ఎస్ భారతమాత'

తిరువనంతపురం : నివాస్ న్యూస్ ప్రతినిధి ఆర్ఎస్ఎస్ కార్యక్రమాల్లో భారతమాతగా పేర్కొంటూ ప్రదర్శించే సింహంపై కాషాయ జెండాతో ఉన్న మహిళ చిత్రాన్ని అధికారిక కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ప్రదర్శించడాన్ని నిరసిస్తూ కేరళ విద్యాశాఖ మంత్రి వి.శివన్‌కుట్టి వాకౌట్ చేశారు. రాజ్‌భవన్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్ రాజ్య పురస్కార అవార్డు ప్రదానోత్స వానికి గురువారం హాజరైన ఆయన ఆ కార్యక్రమం లో ఆర్ఎస్ఎస్ చిత్రాన్ని ప్రదర్శించడాన్ని నిరసిస్తూ బయటకు వెళ్లిపోయారు. అనంతరం శివన్ కుట్టి ఒక ప్రకటన విడుదల చేశారు.

## దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి పైనుంచి దూకి యువతి ఆత్మహత్య



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19**

హైదరాబాద్ నగరంలోని దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి పైనుంచి దూకి యువతి ఆత్మహత్యకు పాల్పడింది. మృతిచెందిన యువతిని సుష్మ(27)గా గుర్తించారు. మాదాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హౌసికింద్రాబాద్ అడ్డగుట్టలో సుష్మ నివాసముంటోంది. బుధవారం హైటెక్ సిటీలోని ఆఫీస్‌కి పని నిమిత్తం ఆమె వెళ్లింది. రాత్రి తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆఫీస్ మేనేజర్‌కు తండ్రి అంజయ్య కాల్ చేశారు. రాత్రి 10.30 గంటలకే ఆమె బయల్దేరినట్లు మేనేజర్ తెలిపారు. కుమార్తె కనిపించడం లేదంటూ ఉదయం 4 గంటలకు మాదాపూర్ పీఎస్‌లో అంజయ్య ఫిర్యాదు చేశారు. దుర్గంచెరువులో మృతదేహం తేలియాడుతోందని గురువారం ఉదయం 7 గంటలకు పోలీసులకు సమాచారం అందింది. అక్కడికి చేరుకున్న పోలీసులు.. మృతదేహం సుష్మదిగా గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. సుష్మ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## లబ్ధిదారులకు ప్రొసిడింగ్లను అందజేసిన మంత్రి వాకిటి శ్రీహరి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా మాగనూరు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నేడు మాగనూరు, కృష్ణ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్లను అందజేసిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య క్రీడలు మరియు యువజనల శాఖ మంత్రివర్యులు డా"వాకిటి శ్రీహరి అనంతరం గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ కూతురు అల్లుడు వస్తే ఎక్కడ పడుకోవాలి కనీసంఉండడానికి రెండు పడకల గదులైన అవసరమని చెప్పి ఓట్లు వేసుకొని గడిచిన 10 సంవత్సరాలలో ఒక్కటంటే ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మన నియోజకవర్గంలో కట్టించలేని దౌర్భాగ్యమైన పరిస్థితిని మనందరం చూసామని అన్నారు కానీ ఇప్పుడు ఉన్నటువంటి మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం పార్టీలకతీతంగా బరకం వేసుకున్న ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇల్లును ఇచ్చి తీరుతామని ఈ సందర్భంగా అన్నారు ఇట్టి కార్యక్రమంలో మాగనూరు కృష్ణ మండలాలకు చెందిన ఆయా శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరు లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## టిడబ్ల్యూజెప రాష్ట్ర అధ్యక్షులు భానోత్ వెంకట్ నాయక్ ను సన్మానించిన జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత....





**హైదరాబాద్ జూన్, 19నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా రెండోసారి ఎన్నికైన సందర్భంగా హైదరాబాదులో వారి క్యాంప్ కార్యాలయంలో ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకట్ నాయక్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం రాష్ట్రంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ పరంగా రావాల్సిన సంక్షేమ పథకాలు, ఐటీడీఏ ట్రైబల్ జర్నలిస్ట్ లకు రుణాలు ఇవ్వాలలి కోరారు. కవిత ని వినతి పత్రం అందజేశారు. వారితో పాటు రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ నాయక్, మేడ్చల్ జిల్లా నాయకులు, శ్రీకాంత్, రామ్ కుమార్,రాంపల్లి నరసింహ, లావుడియా రాజు నాయక్, హైదరాబాద్ జర్నలిస్ట్ నాయకులు అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల.మంజూరు పత్రాలు అందజేత



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మాగనూర్ మండల రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా అమ్మపల్లి గ్రామానికి మంజూరైన 9 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, క్రీడ యువజన శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సమక్షంలో మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద గౌడ్, ఎంపీడీవో , గ్రామపంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కృష్ణ, శ్రీనివాసులు, వెంకటేష్, ఆది, నరేందర్, ఎరుకలు రాము, వెంకటప్ప, శివరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడి అంతక్రియలకు ఆర్థిక సాయం -కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి





**బొల్లారం: జూన్ 19 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

బొల్లారం మున్సిపల్ ఓల్డ్ విలేజ్ హనుమాన్ టెంపుల్ దగ్గర నివాసం ఉంటున్న రాం బర్సాత్ సింగ్ వయసు 56 సంవత్సరాలు పొట్ట కూటి కోసం బిహార్ నుంచి వచ్చి జీవనం సాగిస్తున్నాడు. రామ్ బర్సాత్ సింగ్ 10 ఏళ్ల క్రితం కంపెనీలో పనిచేస్తూ కాలు పోగొట్టుకున్నాడు. కేవలం పెన్షన్ మీద ఆధారపడి బతుకుతున్నాడు గత కొన్ని రోజులుగా అతడు అనారోగ్యంతో బాధపడుతూ నిన్న చనిపోవడం జరిగింది. రామ్ బర్సాత్ సింగ్ కి బంధువులు ఎవరూ లేకపోవడంతో కాలనీవాసులు బిజెపి బొల్లారం మున్సిపల్ టౌన్ ప్రెసిడెంట్ కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తో అతనికి ఎవరూ లేరు అని చెప్పడంతో అతని మృత దేహాన్ని చూసి అంత్యక్రియల కోసం పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలనివాసులు మాట్లాడుతూ ఆనంద్ కృష్ణారెడ్డికి చెప్పగానే వచ్చి సాయం చేసి మీరు నిజంగా మాలాంటి పేదవాళ్లకు ఒక దేవుడుగా దొరికారని కాలనీవాసులు అన్నారు.

## పటాన్‌చెరు రైతులకు రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయండి

**-మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేసిన కాట శ్రీనివాస్ గౌడ్**

**-ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు అండగా ఉంటాం**



**పటాన్ చేరు: జూన్ 19 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నిధులు పటాన్‌చెరు నియోజకవర్గంలోని రైతులకు జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ కలిసి వినతి పత్రం అందచేశారు. మూడు రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ రైతు భరోసా నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ప్రకటించిన నేపథ్యంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని 27,120 మంది రైతులకు నిధులు జమ కాలేదన్న విషయం తెలియడంతో గురువారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు. రైతు భరోసా నిధులు జమ కాకపోవడంతో వ్యవసాయ పనులు ప్రారంభించడం కష్టతరంగా మారిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు ఉండగా కేవలం గుమ్మడిదల మండల రైతులకు మాత్రమే నిధులు జమ అయ్యాయని తెలిపారు. మిగిలిన రామచంద్రపురం, అమీన్పూర్, పటాన్చెరు, జిన్నారం మండలాల పరిధిలోని 27,120 మంది రైతులు 43,302 ఎకరాల్లో వ్యవసాయం సాగు చేస్తున్నారని.. వీరందరికీ తొలి విడత రైతు భరోసా ద్వారా 12 కోట్ల 99 లక్షల రూపాయలు నిధులు విడుదల కావలసి ఉందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల అతి త్వరలో రైతులందరికీ రైతు భరోసా నిధులు అందజేస్తామని హామీ ఇచ్చారని కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ అంశంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు తాను అండగా ఉంటానని పటాన్చెరు రైతాంగానికి కాట శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు.

## కొత్తపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాగనూర్ మండల అధ్యక్షులు. ఆనంద్ గౌడ్





నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ0 మాగనూరు మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ మాగనూరు సర్పంచ్ మాగనూరు మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ శ్రీహరి అన్న సేవా సమితి వ్యవస్థాపకులు ఏ. రవికుమార్

వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు.

మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం కొత్తపల్లి గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో మాగనూరు మండలం కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయింది, గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం లో గ్రామ పరిసర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా180మందికి పైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా85 మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహాబూబ్ నగర్ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది, కొత్తపల్లి గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాలైన కున్సి, తాళం కేరి %ు% లింగంపల్లి ఇతర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చి ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న రీతిలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటి చూపు ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సూచన మేరకు వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో ఇప్పటికే కృష్ణ - మాగనూర్ మండలాల్లోని వివిధ గ్రామాల వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వేలాది సంఖ్యలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి దాదాపు కొన్ని వందల మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించడంతోపాటు కళ్ల అద్దాలు%ు% మందులు అందజేయడం జరిగిందని వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి సభ్యులు తెలిపారు. కంటి చూపు సమస్యలతో చాలా ఇబ్బందులకు గురయ్యే వారమని, కనీసం తమ అవసరాలు సైతం చేసుకోలేక ఇతరులపై ఆధారపడే స్థితిలో ఉన్న తమకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కంటి శస్త్ర చికిత్సలు చేయించి తిరిగి తమకు కంటి చూపు పూర్వపు స్థితిలో తీసుకువచ్చి తమ కంటి సమస్యలను దూరం చేసిన రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి కి మరియు శ్రీహరన్న సేవాసమితి సభ్యులకు ప్రజలు ధన్యవాదాలు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో మరింత విస్తృతంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి నియోజక వర్గంలో ఎక్కడ కూడా కంటి సమస్యలు ఉన్నవారు లేకుండా ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటిచూపు అందించాలన్నదే తమ ధ్యేయమని వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి సభ్యులు చెబుతున్నారు. కార్యక్రమంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్, మహమ్మద్ హుస్సాముద్దీన్ , మహమ్మద్ అఫ్రోజ్ , నరసింహ, వీరితోపాటు మాగనూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శివరాం రెడ్డి , రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ వైద్య నిపుణులు ప్రమోద్, సత్యం గౌడ్, ఖాజా మైనుద్దీన్ కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మప్ప, శంకర్ ,శేఖర్, మారెప్ప, శంకరప్ప, అంజప్ప, ఆనంద్ ,తిప్పన్న, నర్సింలు, తాయప్ప, మంజునాథ్, మల్లేష్, శంకరప్ప, నర్సప్ప, సంజీవ్, చిన్న సంజీవ్, వెంకటేష్, నరేష్, శంకర్, శేఖర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## 'మావోయిస్టులు మానవతావాదులా..?

**బానిసలను విముక్తి చేసిన రక్తసాక్షులా..?'**

**"ఆపరేషన్ కగారు ఆపండి - ఇది ప్రజల పైనే యుద్ధం!'**

**చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీరాష్ట్ర అధ్యక్షుడు**



నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి జూన్ 19:

ఎక్కడ పుట్టింది మావోయిజం? ఎక్కడ చిగురించింది నక్సలిజం?

పసిపిల్లల కన్నీటి తడిలో పుట్టింది!

దళిత బిడ్డలపై జరిగిన అన్యాయాలపై గుండె దగిలినప్పుడు జన్మించింది!

ఆదివాసుల భూములు లాక్కొని రాజధాని నిర్మించిన సమయంలో దీపమైంది!

మావోయిస్టు ఉద్యమం తుపాకీ గుళికలో కాదు - ప్రతి చీకటి జీవితానికి వెలుగులు నింపాలన్న తపనలో ఉంది.

నక్సలిజం వల్ల ప్రజలకు లాభాల పరంపర:

వేల ఎకరాల భూములు దొరల నుంచి స్వాధీనం చేసుకొని పేదలకు పంచిన ప్రజా వీరులు

అన్యాయానికి ఎదురైన రక్షణ గోడ %-% ఎత్తుకుపోతున్న ఆడబిడ్డల రక్షణకు ప్రాణాలకే తెగించిన పోరాటకారులు

వెనుకబడిన మారుమూల ప్రజలకు గొంతు ఇచ్చిన తపోమూర్తులు

ప్రజల రక్తంతో వెలిసిన ప్రజాస్వామ్య పోరాట గాథలు %-% అధికారం కోసం కాదు, అస్తిత్వం కోసం పోరాటం

"ఆపరేషన్ కగారు: ఉగ్రవాదులపై కాదు - ఉగ్రంగా న్యాయం కోసం పోరాడిన వారిపై!"

ప్రజల గుండెల్లో ముద్రపడ్డ నైజాం దుర్మార్గాన్ని ఎదురించిన వారిపైనే ఇప్పుడు బాంబులు.

ఇది ప్రజాస్వామ్యాన్ని అణచివేయాలన్న కుట్ర

ఇది విప్లవ గాథల పైనే తుపాకీ గురిపెట్టి పేల్చే దారుణం

చుంచు కుమార్ ప్రశ్నలు కేంద్రాన్ని కదిలించాలి:

మావోయిస్టులు లేకపోతే దళిత ఆడబిడ్డల రక్షణ ఎక్కడుందీ?

గిరిజన భూములు దొరల చెంతే ఉంటే - రేపటి పల్లెల ఆశలెక్కడ?

మారుమూల ప్రజలకు గొంతులిచ్చిన వాళ్లను ఉగ్రవాదులుగా ముద్రించాలా?

మోడీజీ

వాళ్లు పాకిస్తాన్ ఉగ్రవాదులు కాదు

వాళ్లు ఈ దేశపు పుట్టిన బిడ్డలు !

అవమానాన్ని గాయంగా మోస్తూ

ప్రజల కన్నీటి దీపాలవుతున్నారు!

"ప్రజలే దేవుళ్లు

ప్రజలే శత్రువులుగా చేస్తే - ప్రజలే తిరుగుబాటుగా మారతారు!"లిలి

ప్రజా ధర్మ పార్టీ హెచ్చరిస్తోంది:

"ఆపరేషన్ కగారు పేరుతో మానవతా హక్కులను చంపడం మానండి!

చర్చలు జరపండి!

సమన్వయానికి తలుపులు తెరవండి!

ప్రజల హృదయాల ఆకలి తీర్చండి!"

చరిత్ర చెప్పిన గొప్ప చరిత్రే ఇది

చాకలి ఐలమ్మ, కొమురం భీం

వాళ్లు మావోయిస్టులు కాదు

కానీ వాళ్ల త్యాగమే నక్సలిజం వేదిక

ప్రజా శోషణకు వారే బాణసంచా

బానిసత్వానికి వారే సమాధానం!

మోడీజీ ! ఇప్పటికైనా ఆలోచించండి:

వాళ్లు తుపాకీ పట్టారు

అది ప్రాణాలు తీసేందుకు కాదు

ప్రాణాలను కాపాడేందుకు!

వాళ్లు అడవిలో దాగారు

అది భయంతో కాదు

అన్యాయాన్ని ఎదిరించే ధైర్యంతో!

ఇది మళ్లీ చెబుతున్నది:

మావోయిస్టులు మృగాలు కారు

వాళ్లు మానవతా కాంతుల శోభిత విప్లవ దీపాలు!

ఆపరేషన్ కగారును ఆపకపోతే -చరిత్ర మిమ్మల్ని శపిస్తుంది!

ప్రజలే తిరుగుబాటుగా మారతారు!

ఈ హృదయ విజ్ఞప్తిని దేశపు గుండెలోకే వినిపిస్తున్నది:

చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు

## కారంచేడు ఘటనతో ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ అమలు

చీరాల నివాస్ న్యూస్ ప్రతినిధి 1985 జూలై 17న జరిగిన కారంచేడు నరమేధం, దారుణ మారణకాండ యావత్తు దేశం మొత్తాన్ని ఎంతగానో ప్రభావితం చేసిన కారంచేడు సంఘటనతో భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ప్రివెన్షన్ యాక్ట్ రావడానికి మూల కారణమైన సంఘటన కారంచేడు ఘటనేని కారంచేడు బాధిత పోరాట కార్యనిర్వహణ కమిటీ నాయకులు పేర్కొన్నారు. గురువారం చీరాల మండలం విజనగర కాలనీలోని కారంచేడు మృతవీరుల రుధిర క్షేత్రం వద్ద కమిటి ఏర్పాటు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.జరిగి నాలుగు దశాబ్దాలు పూర్తవుతున్న సందర్భంగా, సమాజంలో ఉండబడిన దళిత, బహుజన, సామాజిక వాదులు, మేధావులు రచయితలు అలాగే సంఘటన జరిగిన నాటినుండి నేటి వరకు కారంచేడు బాధితుల పట్ల సహాయ సహకారాలు అందిస్తూ వారికి అండగా నిలబడిన అన్ని వర్గాల ప్రజలను, ఉద్యమకారులను కమిటీ సాదరంగా ఆహ్వానిస్తూ వారి సేవల పై చర్చించుకోవడానికి జూలై 17న జరిగే సభలో పాల్గొనాలని ఆహ్వానిస్తున్నాం అన్నారు. కాగా ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని కారంచేడు బాధిత పోరాట కార్య నిర్వహణ కమిటీ కారంచేడు మృతవీరుల రుధిర క్షేత్రం వద్ద ఆవిష్కరించడం జరిగింది.కారంచేడు ఘటన తర్వాత జరిగిన సామాజిక, దళిత బహుజన ఉద్యమాల పోరాట ఫలితంగా నేడు దళితులు ఆత్మగౌరవంతో బతకడానికి మూలకారణమైందన్నారు. సామాన్య అణగారిన ప్రజల పట్ల దౌర్జన్యాలను, దుర్మార్గాలను ప్రశ్నించడానికి కారంచేడు ఉద్యమం స్ఫూర్తి నింపిందనన్నారు.

# పన్ను వసూళ్లపై ఏపీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు వేధింపులు వద్దంటూనే

## పన్నుల వసూళ్లలో అవగాహన కల్పించాలన్న సీఎం చంద్రబాబు
## వ్యవస్థలో లొసుగులు వాడుకుని రెవెన్యూకు గండి కొడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం
## ఆదాయార్జనకు కొత్త మార్గాలు అన్వేషించాలని సూచన
## ఆదాయార్జన శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్ష




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 19**

పన్నుల వసూళ్ల విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. పన్నుల వసూళ్లపై అవగాహన కల్పించాలని, వేధింపులు వద్దని అధికారులకు సూచించారు. వ్యవస్థలోని లొసుగులను వాడుకుని రెవెన్యూకు గండి కొడితే మాత్రం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులు రెవెన్యూ లక్ష్యాలకు సంబంధించి ముఖ్యమైన సూచనలు చేశారు. అదే సమయంలో పన్ను వసూళ్లలో వ్యాపారులు, పన్ను చెల్లింపుదారులను ఇబ్బందులకు గురి చేయొద్దని స్పష్టం చేశారు. పన్ను వసూళ్లకు సంబంధించి వారిలో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పన్ను చెల్లింపులకు సంబంధించి 2017 నుంచి ఉన్న సమాచారాన్ని విశ్లేషించాలని సీఎం సూచించారు. ఎగవేత దారులకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాల గురించి కూడా పునరాలోచన చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ప్రభుత్వ శాఖలు చేసే పన్ను వసూళ్లకు సంబంధించి ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ కూడా చేస్తామని సీఎం చెప్పారు. ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం కావటమే కూటమి ప్రభుత్వానికి ముఖ్యమన్నారు. మరోవైపు 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 1.24 లక్షల కోట్ల మేర ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఆదాయాన్ని పెంచుకోగలిగితే అభివృద్ధి, సంక్షేమాన్ని మరింత చేయగలుగుతామని సీఎం చంద్రబాబు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ, వాణిజ్య పన్నుల వసూళ్లకు సంబంధించి ఆయా జిల్లాల జాయింట్ కమిషనర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడారు. పన్ను వసూళ్లలో మెరుగైన ఫలితాలు సాధించటంపై చిత్తూరు, కర్నూలు, కాకినాడ, అనంతపురం, నెల్లూరు జిల్లాలకు చెందిన వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్లను సీఎం అభినందించారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను సరిచేస్తేనే సమస్యలు తొలగుతాయని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ప్రక్రియ జరగకపోతే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి శాశ్వతంగా ఇబ్బందుల్లో పడుతుందని చెప్పారు. విశాఖ, విజయవాడ లాంటి నగరాల నుంచి రాష్ట్ర ఆదాయానికి తోడ్పడేలా రెవెన్యూ ఆర్జన పెరిగేలా చూడాలని చంద్రబాబు సూచించారు.

పెరిగిన రెవెన్యూ కలెక్షన్లు

గతేడాదితో పోలిస్తే రెవెన్యూ వసూళ్లు పెరిగాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలో 2025 ఏప్రిల్ నెలలో రూ. 906.12 కోట్లు, మే నెలలో రూ.916 కోట్ల మేర వసూళ్లు అయ్యాయని అధికారులు వివరించారు. గతేడాది ఇదే సమయానికి ఏప్రిల్ నెలలో రూ. 663.29 కోట్లు, మే నెలలో రూ.583 కోట్ల మేర ఉన్నట్టు అధికారులు సీఎంకు తెలిపారు. రాష్ట్రంలో జీఎస్టీ ఆదాయం క్రమంగా పెరుగుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జీఎస్టీ, వాణిజ్య పన్నుల రాబడి 5.71 శాతం మేర పెరిగాయని స్పష్టం చేశారు. జీఎస్టీ, వాణిజ్య పన్నులకు సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 43,020 కోట్ల మేరకు వసూళ్లు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

నూతన మద్యం విధానం ద్వారా వ్యవస్థను పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. నూతన మద్య విధానం అమలు అనంతరం రాష్ట్రానికి రూ.2,432 కోట్ల మేర ఆదాయం పెరగనున్నట్టు సీఎంకు అధికారులు వివరించారు. గనుల శాఖలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపగ్రహ సమాచారాన్ని అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఖనిజాలు, ఇసుక తవ్వకాలకు సంబంధించి ఖచ్చితమైన డేటాను సేకరించడంతో పాటు ఆదాయం ఆర్జించేందుకు సాంకేతికతను వినియోగించుకోవాలని సీఎం సూచించారు. తద్వారా 30 నుంచి 40 శాతం మేర అదనంగా ఆదాయాలు పెంచుకోవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మరోవైపు రాష్ట్రంలో అటవీశాఖ ఆధీనంలో ఉన్న ఎర్ర చందనం విక్రయానికి సంబంధించి అంతర్జాతీయంగా ఉన్న ధరల్ని బేరీజు వేయాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

పనితీరు, ప్రతిభ ఆధారంగానే పోస్టింగులు

ఆదాయార్జనలో కీలకమైన శాఖలు, విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచే అధికారులను నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సరైన వ్యక్తులు సరైన చోట్ల ఉంటేనే మెరుగైన ఫలితాలను సాధించగలుగుతామని ఆయన అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను సాధించగలిగిన వారు సరైన స్థానాల్లో ఉండాలని స్పష్టం చేశారు. దీనిపై కసరత్తు చేయాల్సిందిగా సీఎం ఆదేశించారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖకు సంబంధించిన సేవలు మరింత యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ఆదాయార్జనకు కొత్త మార్గాలను అన్వేషించాలని సీఎం స్పష్టం చేశారు.

# వాజేడు వెంకటాపురంలో చట్టం చుట్టంగా మారుతుందా..?

## నకిలీ విత్తనాలపై పెట్టాల్సిన కేసులు ఏంటిది..?
## పెట్టిన చట్టపరమైన సెక్షన్లు ఏంటివి..?
## జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టి ఇప్పటికైనా సారిస్తారా..?
## - పిట్ట శ్రీనివాస్ రెడి సుప్రీంకోర్టు న్యాయవాది

హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి నివాస్ న్యూస్ జూన్ 19

విత్తన మోసాలకు బాధితులైన రైతులకు న్యాయం లేకుండా, నిందితులకి రక్షణ ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వ విధానమా..?

ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల్లో మొక్కజొన్న నకిలీ విత్తనాల సరఫరాతో, గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోయారు. నష్టం వల్ల రైతులు చందర్ రావు, మధు కృష్ణ మానసికంగా కుంగిపోయి చనిపోయినట్లు కుటుంబాలు ఆరోపిస్తున్నాయి ఈ ఘటనలో ప్రధాన నిందితుడు బహుళజాతీయ కంపెనీల దళారీ గోడవర్తి నరసింహమూర్తిపై క్రైం నంబర్ 69/2025, 71/2025 కింద కేసులు నమోదు చేసినా చట్ట ప్రకారం నాన్-బెయిలబుల్ సెక్షన్లు నమోదు చేయకపోవడంపై ప్రజలందరూ ప్రశ్నిస్తున్నారు.

కేసులో నమోదు చేసిన ప్రస్తుత సెక్షన్లు:

BNS 318(4) - నకిలీ వస్తువుల సరఫరా

SC/ST Atrocities Act 3(i)(r)(s)- గిరిజనులపై చట్టవిరుద్ధంగా దుర్వినియోగం

విత్తన చట్టం 1986 ప్రకారం సెక్షన్ 19

అయితే, రైతుల చావుకు దారితీసిన కారణాలు స్పష్టంగా ఉండగా, BNS సెక్షన్ 108 (అప్రత్యక్ష హత్యకు ప్రేరణ %-% 10 ఏళ్ల శిక్ష)ను ఎందుకు చేర్చలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఒకరిపై 108 సెక్షన్ - ఇంకొరిపై ఎందుకు మినహాయింపు..?

గతంలో ఇదే BNS 108 సెక్షన్ కింద పాన్ ఇండియా నటుడు అల్లు అరవింద్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేసిన పోలీసులు

అదే పోలీస్ వ్యవస్థ ఇప్పుడు గిరిజన రైతుల మరణానికి కారణమైన గోడవర్తి నరసింహమూర్తిపై ఎందుకు తేలికపాటి సెక్షన్లతో సరిపెట్టింది?

రైతు జీవితాల కన్నా నిందితుల ప్రచారం ముఖ్యమా..?

రైతులు చనిపోతే పట్టించుకోరు

కానీ దళారులకు మాత్రం చట్టం మడచిపెడుతుందా?

గతంలో రైతులు చేతికి బేడీలు వేసిన అధికారులను సస్పెండ్ చేసిన ప్రభుత్వం, ఇప్పుడు మాఫియాలపై ఎందుకు మౌనంగా ఉంది? రైతు సంఘాల, లీగల్ సెల్ నాయకుల గళం - రాష్ట్రాన్ని కదిలించాలి!

సుప్రీం కోర్టు న్యాయవాది, బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకుడు పిట్టా శ్రీనివాసరెడ్డి , రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, జిల్లా ఎస్పీ, డీజీపీకి అందించిన విజ్ఞప్తి ప్రకారం:

నకిలీ విత్తనాల మాఫియాపై BNS సెక్షన్ 108 కింద కేసులు నమోదు చేయాలి

నిందితులపై PD యాక్ట్ నమోదు చేసి జైలుకు తరలించాలి

నష్టపోయిన రైతులకు లక్షల్లో నష్టపరిహారం చెల్లించాలి

అక్రమంగా రిజర్వ్ ఫారెస్ట్ కబ్జా చేసిన టేకు చెట్ల గుట్టును విచారించి, బినామీల పేర్లను బయటపెట్టి చట్టపరంగా శిక్షించాలి



వెంకటాపురం మండలాన్ని నాశనం చేస్తున్న పోలీస్ అధికారులు ఎవరు..?

జాతీయ ST కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ చిరుతపల్లి పర్యటన సమయంలో స్పష్టమైన వివరాలు తెలుసుకున్నప్పటికీ, అక్కడి అధికారులపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు చేపట్టలేదు?

ఈ వ్యవహారంలో ఉన్న రాజకీయ అండ ఎవరిది..?

ప్రజలు ప్రశ్నిస్తున్న ప్రశ్నలు:

నకిలీ విత్తనాల వల్ల రైతులు చనిపోతే ఎవరు బాధ్యత వహించాలి..?

మాఫియాలను వదిలి, రైతులను మోసం చేసిన వారిని ప్రోత్సహిస్తే - అది ప్రజా వ్యతిరేకత కాదా..?

ములుగు జిల్లా ఎస్పీ - రైతులకు న్యాయం చేయకపోతే, న్యాయమా మీ కర్తవ్యం?

రైతు పోరాటం ఆగదు - ప్రభుత్వం మౌనంగా ఉంటే ప్రజలే తిరగబడతారు!

"ప్రజలే రాజ్యాధికారానికి మూలం.

వారి నమ్మకాన్ని పూడ్చి వేస్తే చరిత్ర క్షమించదు!"- పిట్ట శ్రీనివాస్ రెడ్డి

ఈ అంశంపై తక్షణం తీసుకోవలసిన చర్యలు:

1. గోడవర్తి నరసింహమూర్తి, ముడుంబా శ్రీను, వాసు మీద
   BNS 108, PD యాక్ట్ కింద కఠిన చర్యలు
2. పట్టభద్రుల భూముల అక్రమ వ్యవహారాలపై ప్రత్యేక విచారణ
3. రైతులకు లక్షల్లో నష్టపరిహారం చెల్లించాలి
4. విత్తన చట్టం ప్రకారం కంపెనీల లైసెన్స్ రద్దు
5. వెంకటాపురం అధికారులపై శాఖానుగుణ చర్యలు

# ఈనెల మూడు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 19**


ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 20, 21 తేదీల్లో బిజీగా ఉండనున్నారు. బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ లలో ఆయన పర్యటనలు నిర్వహించనున్నారు. ప్రధాని కార్యాలయం అధికారికంగా ఈ వివరాలు ప్రకటించింది. జూన్ 20న మోదీ బీహార్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. అక్కడ పలు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ఇది కీలక దశగా భావిస్తున్నారు. ఒడిశాలో కొత్త ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయింది. ఈ నేపథ్యంలో జరిగే కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరవుతారు. ఇది ఆయా రాష్ట్రాల్లో మోదీ ప్రజాకానెక్ట్‌ను బలోపేతం చేస్తోంది.

విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

జూన్ 21న విశాఖపట్నంలో యోగా దినోత్సవం జరగనుంది. ఇది 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కావడం విశేషం. ప్రధాని మోదీ స్వయంగా ఇందులో పాల్గొనబోతున్నారు. విశాఖ బీచ్ రోడ్డులో ప్రజల మధ్యలో మోదీ యోగా చేస్తారు. ఉదయం 6.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుంది. అనంతరం మోదీ ప్రసంగించనున్నారు.

ఐదు లక్షల మందికి పైగా హాజరు

ఈ యోగా వేడుకకు 5 లక్షల మందికి పైగా హాజరవుతారు. దేశవ్యాప్తంగా 3.5 లక్షల ప్రాంతాల్లో యోగా వేడుకలు జరుగుతాయి. One Earth, One Health అనే థీమ్‌తో వేడుకలు కొనసాగుతాయి. 2015లో జూన్ 21ను యోగా దినంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం మోదీ యోగా వేడుకల్లో పాల్గొంటున్నారు. ఢిల్లీ, ఛండీఘడ్, మైసూరు వంటి ప్రదేశాల్లోనూ పాల్గొన్నారు.



# రిలే నిరాహార దీక్షలు తాత్కాలిక విరమణ



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

బుట్టాయగూడెం షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేయాలని కోరుతూ బుట్టాయగూడెం తహశీల్దార్ ఎదురుగా గత 35 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ఆదివాసీ జెఎసి జిల్లా ప్రధాన కార్యదర్శి సోదెం ముక్కయ్య తెలిపారు. ఆదివాసీ జెఎసిని చర్చలకు ఆహ్వానించి ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తునందున షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం డ్రాఫ్ట్ కాపీని మంగళవారం సిఎంఒ కార్యాలయానికి అందించినట్లు తెలిపారు. మెగా డిఎస్‌సి ఫలితాలు ప్రకటించే నాటికి షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేయాలని వినతి పత్రం అందించామన్నారు. షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందుకు మే 14వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఐటిడిఎల వద్ద గత 35 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలను తాత్కాలికంగా విరమిస్తున్నట్టు ప్రకటించారు. రిలే నిరాహార దీక్షలు తాత్కాలికంగా విరమిస్తున్నప్పటికి షెడ్యూల్ ఏరియా ఉద్యోగ నియామకాల చట్టం, ఏజెన్సీ ప్రాంతానికి ప్రత్యేక డిఎస్‌సి నోటిఫికేషన్ కోసం వివిధ రూపాల్లో ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. స్థానిక గిరిజనులకే ఏజెన్సీలో ఉద్యోగాలు అంటూ సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీని నెరవేర్చాలని, మెగా డిఎస్‌సి 2025లో ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయ ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలతో భర్తీ చేసే విధంగా డిఎస్‌సి ఫలితాలకు ముందు షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని కోరారు. గత 35 రోజులుగా ఐటిడిఎల వద్ద రిలే నిరాహారదీక్షలను నడిపిన ఆదివాసీ జెఎసి నాయకులకు, గ్రామాల నుంచి తరలివచ్చి దీక్షలో ప్రత్యక్షంగా పాల్గొన్నవారికి, శాంతిభద్రతలను పర్యవేక్షించిన పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చయ్యపాలెం సర్పంచి కుంజా వెంకటేశ్వరరావు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా కృష్ణంరాజు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండలాధ్యక్షులు రవ్వ బసవరాజు, పోడియం కొవ్వాడయ్య, గుజ్జు రమేష్‌బాబు, కారం వెంకటేశ్వరరావు, పూసం గంగాదేవి, పూసం శ్రీను పాల్గొన్నారు.

# యాత్రల పేరుతో శాంతిభద్రతలకు విఘాతం: గన్ని

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



రాజమహేంద్రవరం : గత ఎన్నికలలో కేవలం 11 సీట్లకు పరిమితం చేసి చివరకు ప్రతిపక్ష హెూదా కూడా దక్కకుండా చేసిన ప్రజలపై జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు కనిపిస్తుందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. ఓదార్పు యాత్ర పేరుతో రాష్ట్రంలో ఆయన సృష్టిస్తున్న రభస దారుణంగా ఉందని, శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలుగుతుందని అన్నారు. ఆయన పర్యటనలు చూస్తుంటే ప్రజలపై యుద్ధానికి వెళ్ళినట్టే కనిపిస్తుందని, శాంతి భద్రతలను ఏ మాత్రం దృష్టిలో పెట్టుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్తెనపల్లిలో జరిగిన ఓదార్పు యాత్రలో ఇద్దరు అమాయకుల ప్రాణాలు కోల్పోయారని, వారిని కనీసం పట్టించుకోలేదని దుయ్యబట్టారు. ఇటీవల యుద్ధంలో మరణించిన మురళీనాయక్ నివాసానికి వెళ్ళినప్పుడు అంత ఆర్భాటంగా వెళ్ళాల్సిన అవసరం లేదని, అక్కడ కూడా జై జగన్ అనే నినాదాలు చేయడం సిగ్గుచేటన్నారు. తన సొంత జాగీరులా భావించే కడపలో టిడిపి మహానాడు దిగ్విజయంగా జరగడాన్ని జీర్ణించుకోలేక ప్రజలపై, అధికారులపై మైండ్ గేమ్ ఆడుతూ రాబోయే ఎన్నికలలో తానే అధికారంలోకి వస్తానని, అప్పుడు ఒక్కొక్కరి అంతు చూస్తానని బెదిరించడం చూస్తే రాష్ట్రాన్ని ఎక్కడకు తీసుకెళ్ళాలనుకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. సత్తెనపల్లి ఓదార్పుయాత్రలో రకరకాల ఫ్లెక్సీలు ప్రదర్శించారని, అందులో వైసిపి అధికారంలోకి వచ్చాక ఒక్కొక్కరి తలలు నరికేస్తామని బహిరంగంగా ప్రదర్శిస్తుంటే పోలీసులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వ హాయాంలో ఆ ప్రభుత్వ తప్పుడు వైఖరిని ఎత్తిచూపిస్తే అక్రమంగా అరెస్టులు చేసేవారని, ఇప్పుడు బహిరంగంగా నరికేస్తాం అని ఫ్లెక్సీలు చూపిస్తుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏమి చేయాలనుకుంటున్నారో భయాందోళనగా ఉందని గన్ని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తల్లో మనోస్థైర్యం పెంచడానికి దుర్మార్గులకు దుర్మార్గంగానే బుద్ధి చెప్పాలని, అశాంతిని సృష్టించాలన్న ఆలోచన కూడా రాకుండా కఠిన చర్యలు చేపట్టాలని గన్ని కోరారు.